మాస్కో సభలలోని చరిత్రాత్మక నిర్ణయాలు

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం పటిష్టమవడానికి సదవకాశాలు

సోవియట్ ప్రజలకు, సోవియట్ యూనియన్ తలమానికంగా ఉన్న సోషలిస్టు ప్రపంచానికీ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికీ, అభ్యుదయ ప్రపంచం యావత్తునూ, అక్టోబర్ సోషలిస్టు మహావిప్లవ 40 వ వార్షికోత్సవం అత్యంత ప్రముఖఘటన.

1917 నుండి గత నలభైఏండ్లలో జరిగిన ఘటనలు పెట్టుబడిదారీ విధానం క్రమేపీ పతనం చెందడమూ, సోషలిజం బలపడుతుమా తెలియజేశాయి.

పెట్టుబడిదారీ విధాన చరిత్రలో అత్యంత విషమ ఆర్థిక సంక్షోభాన్నీ, చరిత్రలో మున్నెన్నడూ ఎరుగని స్థాయిలో సోషలిస్టు ఆర్థికసంపద పెంపొందడాన్నీ, అవి తెలియజేశాయి.

ప్రపంచంపై పెత్తనం వహించాలని ఫాసిజం చేసిన దుష్టయత్నాన్నీ, దానిని నిర్మూలించవలసి వచ్చిన సోవియట్-జెబ్బగొట్టి ఓడించడాన్నీ ఈ ఘటనలు తెలియజేశాయి.

ప్రపంచ స్థాయిలో బలాబలాలలో మార్పు తెచ్చి చైనా ప్రజల మహా విప్లవాన్ని అది తెలియజేశాయి.

95 కోట్ల ప్రజలు నివసించే కాలనీలలో కార్మికవర్గ నాయకత్వాన శ్రామిక ప్రజల విజయాన్ని సాధించడం అది తెలియజేశాయి.

ఆసియా - ఆఫ్రికాలలో బలమైన రాజ్య పరిపాలన భిన్నమై అనేక దేశాలు జాతీయ స్వాతంత్ర్యాన్ని పొందడం అది తెలియజేశాయి.

ఈశకంలోని ముఖ్యవిషయం

మనం నివసించుతూన్న ఈశకంలోని ముఖ్యవిషయం పెట్టుబడిదారీ విధానంనుండి సోషలిజానికి పరివర్తన చెందడం అని దీనినంతటినీ తెలుస్తుంది

ప్రపంచ రూపురేఖల్ని మార్చివేసిన ఈ పరిణామాలలో అక్టోబరు విప్లవమూ, అది ప్రచారంచేసిన అభిప్రాయాలూ, సోవియట్ యూనియనూ నిశ్చితమైన కేంద్ర పాత్ర వహించాయి. గత నలభై ఏండ్లలో సోవియట్ యూనియన్‌లాగ, చరిత్రక్రమంపై అంత నిశ్చిత ప్రభావాన్ని కలుగజేసిన దేశం ఏదీలేదని అందరూ అంగీకరించుతారు.

అందుచేత సమాజంగానే సోషలిస్టు శిబిరానికి సోవియట్ యూనియన్ నాయకత్వం వహించుతుంది. సోషలిస్టుమార్గాన్ని చేపట్టిన దేశాలకు అందుకు ప్రయత్నం చేస్తున్న దేశాలకూడా సోవియట్ అనుభవం అత్యంత ప్రాముఖ్యతవుడం సహజమూ, తప్పనిసరీకూడా.

కామ్రేడ్ యస్. యస్. కృశ్చేవ్ నవంబర్ 6 వ తేదీన మాస్కో సోవియట్ జుబిలీ సమావేశానికి నివేదిక అందిస్తూ, ఈ నలభై ఏండ్లలో సోవియట్ ప్రజలు అనుసరించిన పంథానూ పేర్కొన్నారు. ఆయన ఇలా అన్నారు :

"కామ్రేడ్స్ :

బోల్షివిక్ విప్లవం అంటే అర్థం కార్మికవర్గ నిరాశనమనీ, బలహీనులైన రైతుల నిరాశనమనీ మన శత్రువులు వ్యాపింపచేసిన కట్టుకథను సోవియట్ ప్రజలు సాధించిన అభివృద్ధి పటాపంచలు చేసింది. అభివృద్ధిని తమ చేతులలోకి లాక్కున్న మన ప్రజలు నిస్సందేహంగా పొందువరులనీ, శాశ్వత ఆధ్యాత్మిక (స్పిరిచ్యుయల్) విలువలను మరింత ఉన్నతీకరించడంలో నిర్విరామకృషి చేస్తున్నదనీ నలభై ఏండ్ల ప్రాయంకల మన ప్రభుత్వానుభవం చెబుతున్నది. సోషలిజం క్రిందనే, సామాజిక వ్యక్తిగత జీవితరంగాలలో పెద్దపెట్టున నిజమైన పురోగమనం వుంటుందనీ, శాశ్వత సంపద ఉత్పత్తిలో క్రమమైన అభివృద్ధి వుంటుందనీ, యావత్ ప్రజల సాంస్కృతిక స్థాయి, సంస్కృతి ఇదివరకెన్నడూలేనంతగా అభివృద్ధిచెందినదనీ అది తెలియజేస్తోంది."

ఇది పొల్లుమాట లేనిమాట. దీనికి పెద్ద వివరణ అవసరం లేదు ఇంత చూసిన తర్వాతకూడా, సోషలిజం పెట్టుబడిదారీ విధానాన్ని పీడించగలడానీ, అమెరికాను మించిపోవాలని సోవియట్ నాయకులు ఇచ్చిన నినాదం నిజంగా ఆచరణసాధ్యమా అనీ, సందేహించేవారెవరైనా ఉంటే, రెండు స్పుత్నిక్‌లను సోవియట్ పంపడంతో వారి నోరు కట్టుపడింది. పెట్టుబడిదారీవిధానపు సంకెళ్ళ మండి విముక్తిచెందినతర్వాతమానవునిస్వజనాన్ని కొన్ని పెట్టుబడిదారీ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు ప్రధాన పార్టీలయ్యాయి. శాంతి, ప్రజాతంత్రం, సోషలిజంలకోసం జరిగే పోరాటంలో ప్రతిచోటా అవి అగ్రశ్రేణిలో నిలబడుతున్నాయి.

అక్టోబర్ విప్లవ 40 వ వార్షికోత్సవాలకు 64 కమ్యూనిస్టుపార్టీల నాయకులు, ప్రతినిధులూ వచ్చారు. ఈ అవకాశాన్ని వారుపయోగించుకొని తాము ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. కార్మికవర్గం అధికారంలో వున్న 12 దేశాల కమ్యూనిస్టులుకూడా ఏకీభావంగా ఒక ప్రకటన చేశారు. 64 కమ్యూనిస్టుపార్టీలు ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితి పై కూలంకషంగా చర్చ జరిపిన తర్వాత ఏకగ్రీవంగా ఒక ప్రణాళికను ఆమోదించారు.

ఉద్యమ సమైక్యత

ఈ సమావేశాలూ, ఈ సమావేశాలలో జరిగిన నిర్ణయాలూ, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతనూ, సంఘీభావాన్ని తెలియజేస్తాయి. పరస్పర గౌరవం, ఒకరినొకరు పూర్తిగా అర్థంచేసుకోడం, సహృద్భావం గల వాతావరణంలో ఈ సమావేశాలు జరిగాయి. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం విశ్వంసమై సంఘీభావమంటుంది అని పెట్టుబడిదారీలు చేసే ప్రచారం అందుచే ఆధారరహితమైనది.

అక్టోబరు ఉత్సవాల సందర్భంలో మాస్కోలో పెద్ద కుట్ర జరుగుతూందని సామ్రాజ్యవాదులూ, వారి ఏజెంట్లూ చిత్రించడానికి చాలా ప్రయత్నపడ్డారు. వాళ్ళ మనస్సులో వున్నదీ, బహిరంగంగా వారు చెప్పనదీ ఒక విషయం వుంది. అది: మరో ప్రపంచయుద్ధ సన్నాహాలకు వ్యతిరేకంగా సమిష్టిఆలోచనతో పని చేయాలని మాస్కో సమావేశం నిశ్చయించడం. దురాక్రమణ కూటమిగా ఏర్పడిన సామ్రాజ్యవాద ప్రభుత్వాల నాయకులు, వారి ఉపగ్రహాలు, బూర్జువా వార్తాయంత్రాలు సోషల్ డెమొక్రటిక్ నాయకులు మాత్రమే సమావేశం కావడానికి పాకుతున్నట్లు సామ్రాజ్యవాదులు మాట్లాడుతారు. అదే పాకులాడుతూ కమ్యూనిస్టులు ఉపయోగించుకొంటే, మానవజాతికి ప్రమాదం వాటిల్లినట్లు మాట్లాడుతారు

ఈ ప్రచారంలో చిత్తశుద్ధిగల వాడెవ్వడూ మోసపోడు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంపుట్టిన నాటినుండి అది శ్రామికవర్గ అంతర్జాతీయత అనే భావం, చైతన్యంతో పనిచేస్తుందనే విషయం అందరికీ తెలిసినదే. మార్క్సిజం-లెనినిజం అనే సమిష్టి సిద్ధాంతానికి కట్టుబడుతూ; సోషలిజం కమ్యూనిజం అనే సమిష్టి లక్ష్యంకోసం పనిచేస్తూ; శ్రమజీవుల అధికార విజయానికై సాగించే సమిష్టి పోరాటంలో వ్యక్తమవుతూ; తమ తమ దేశాల స్వాతంత్ర్యంకోసం వివిధదేశాలమధ్య స్నేహంకోసం, ప్రజాతంత్రంకోసం, ప్రజా సామాన్య ప్రయోజనాల రక్షణకోసం పోరాడుతూ; కమ్యూనిస్టులు ఎల్లప్పుడూ తమలోతాము సంఘీభావానికై కృషి చేశారు.

శాంతిలో విశ్వాసం

శాస్త్రీయ సోషలిజానికి స్థాపకులైన మార్క్స్ ఎంగెల్సులు 1848 లోనే చరిత్ర ప్రసిద్ధమైన "కమ్యూనిస్టు ప్రణాళిక"లో ఇలా అన్నారు :

"విభిన్నదేశాల శ్రామికవర్గాల జాతీయ పోరాటాలలో, ఆయా దేశాల ప్రమేయం లేకుండా, కమ్యూనిస్టులు యావత్ శ్రామికవర్గ సమిష్టి ప్రయోజనాలను చూపించి ముందుకు తీసుకు వస్తారు."

ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితిని చర్చించడానికి సమావేశమైన 64 కమ్యూనిస్టుల మహాసభకు, ఇదివరకెన్నడూ లేనంతగా ప్రతినిధులు వచ్చారు. ఈ మహాసభ ప్రకటనలో తెలియజేసినట్లు ఈనాడు ప్రపంచవ్యాపితంగా అత్యంత ప్రముఖమైన కర్తవ్యం, శాంతిని సంరక్షించుటలో సమిష్టి ఆలోచనతో గూడిన చర్య అని ఈ మహాసభ నిర్ణయించినది.

ఈ సమిష్టి కర్తవ్యంకోసం ప్రపంచవ్యాపితంగా సాగించే పోరాటాన్ని మరింత బలపరచడానికి 64 కమ్యూనిస్టుపార్టీల మహాసభలో ఆమోదింపబడిన ప్రణాళిక చరిత్రాత్మక పాత్ర వహించగలదు.

ఈ ప్రణాళిక, శాంతిలో విశ్వాసం ప్రకటించే ఒక ప్రకటన మాత్రమే గాదు. శాంతిని రక్షించడం సాధ్యమే అని అనుభవంవల్ల గడించిన విశ్వాసంతో నిండి వుంది అది. వారు నివసించే దేశం ఏమయినప్పటికీ, వారి రాజకీయ సంబంధాలేమయినప్పటికీ, వారితో నిమిత్తంలేకుండా, శాంతి ప్రియులందరినీ ఐక్యపరచే నిర్దిష్టచర్యతో గూడిన కార్యక్రమాన్ని అదిముందు పెట్టింది ఈప్రకటనను ప్రాతిపదికగా తీసుకొని విశాల ప్రజానీకమీకరణ జరిగేటట్లు చూడడం ప్రతిదేశ కమ్యూనిస్టుపార్టీ పవిత్ర కర్తవ్యం.

పన్నెండుదేశాల ప్రకటన మార్క్సిజం - లెనినిజం యొక్క సృజనాత్మక అభివృద్ధి అనీ, ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సమిష్టి అనుభవాన్ని క్రోడీకరించుతూందనీ, అనేక దేశాల కమ్యూనిస్టులు అప్పుడే ప్రశంసించారుకూడా. ఇదివరలో అందరగోళం ఏర్పడినచోట్లను ఈ ప్రకటన విస్పష్ట పరచుతుంది. కార్మికవర్గానికి, కమ్యూనిస్టు పార్టీలకూ అదిముందుమార్గాన్ని చూపి, అసాధారణమైన శక్తితో సాయుధమవుతుంది.

అవకాశవాదంపై పోరాటం

సోవియట్ యూనియన్ కమ్యూనిస్టుపార్టీ ఇరవయ్యవ కాంగ్రెసు సూచనలు జీవితానుభవంవల్ల సరియైనవని రుజువయ్యాయి. ఆ సూచనలను ఆధారం చేసుకొని రూపొందించిన పన్నెండు దేశాల కమ్యూనిస్టుపార్టీల ప్రకటన, కొందరు ఆ సూచనలకు యిచ్చే అవకాశవాద వ్యాఖ్యలను ఎదిరించింది; సోషలిస్టు విప్లవ ప్రధాన సూత్రాలలోని సత్యాన్ని, జాతీయ సరిహద్దులంటూ లేక అన్నిదేశాలకూ వర్తించేసూత్రాలలోని సత్యాన్ని తిరిగి నొక్కిచెప్పింది; ఈ సూత్రాలను నిర్లక్ష్య పరచినట్లయితే పెట్టుబడిదారీ విధానాన్ని కూలద్రోయడానికి శ్రామికవర్గం సాగించే పోరాటంలో, శ్రమజీవులిదివరకే విజయం సాధించిచోట సోషలిస్టు విధానాన్ని సుస్థిరపరచడం కోసం సాగించే పోరాటంలో, శ్రామిక వర్గాన్ని నిరాయుధులను చేస్తుంది.

రివిజనిజం (మూల సిద్ధాంతాలను తిరిగి వ్రాయాలనే వాదం) ధోరణులు నేడు ఎలా ప్రదర్శిత మవుతాయో, వాటిపర్యవసానాలేమిటో, వాటికి అంతంగాని, పొమ్మాయార్థాలేమిటో, అవి తీసుకొస్తుదానికి పరిస్థితులేమిటో, వాటిని నిర్మూలించాలిసిన తక్షణ కర్తవ్యం ఏమిటో నిర్దిష్టపరుచుతుంది 12 దేశాల కమ్యూనిస్టుపార్టీల ప్రకటనలోని సూత్రాలు తెలియజేశాయి. ఇది ప్రత్యేకంగా చెప్పుకోదగిన ప్రముఖ విషయం.

అంతర్జాతీయపరంగా కక్షుల బలాబలాలలో నిశ్చితమార్పులు ప్రపంచమంతటా శ్రమజీవులలోను, అభ్యుదయ శిబిరాలలోను సోషలిస్టు అభిప్రాయాలు ప్రబలంగా పెంపొందడమూ, గతంలో అవలంబించబడినవిచ్చిన పద్ధతులకు అనేకవిధాల విభిన్నమయిన పద్ధతులలో, శాంతియుత పద్ధతులలో అనేక దేశాలలో సోషలిస్టు విజయం సాధ్యమవడానికి విపుల అవకాశాలును, అనుకూల పరిస్థితులను సృష్టించింది. ఈఅవకాశాలను వాస్తవికతగా రూపొందించడానికి ప్రతి కమ్యూనిస్టుపార్టీ తన శక్తికొలదీ ప్రయత్నించాలి.

ఇదే సమయంలో ఈ అంశాలనే సోషలిజానికి విరుద్ధులైన వ్యక్తులూ, తప్పుడు అభిప్రాయాలు గలవారూ ఉపయోగించుకొంటారని గుర్తుంచుకోవాలి. విప్లవపోరాటమార్గంనుండి శ్రామిక జనసామాన్యాన్ని పెడమార్గం పట్టించడానికి; మార్క్సిజం - లెనినిజం ప్రధాన సూత్రాలు బూజుపట్టిపోయాయనే అభిప్రాయాన్ని పొడుకొల్పడానికీ; సోషలిజానికి పరివర్తన సుదీర్ఘమైన పరిణామక్రమం ద్వారా జరుగుతుందనీ, నిశిత ఘర్షణలూ, సంక్షోభాలూ ఉండవనీ అనే అభిప్రాయాన్ని కల్గించడానికీ; బూర్జువా ప్రజాతంత్రంపైన, పార్లమెంటరీ కార్యక్రమంమీద అత్యధికంగా ఆధారపడటానికీ వారు ప్రయత్నించుతారు. ఇలాంటి అభిప్రాయాలకు లోనుగావడానికి అవకాశమిచ్చే కమ్యూనిస్టులు, ఈ అభిప్రాయాలకు వ్యతిరేకంగా నిర్విరామంగా పోరాటం సాగించని కమ్యూనిస్టులు, పొస్తవంలో ప్రజాసామాన్య కార్యకలాపాలను స్తంభింపచేయడంలోను, వారి ఉద్యమాన్ని బలహీనపరచడంలోను పెట్టుబడిదారీవర్గానికి సహాయపడతారు.

మితవాద అవకాశవాదం మార్క్సిజం - లెనినిజంయొక్క సూత్రాలకు వ్యతిరేకంగా, మొటుగా బహిరంగంగా ప్రదర్శితంకాదనేవిషయాన్ని ఇక్కడ నొక్కి చెప్పడం అవసరం.

మితవాద అవకాశవాదం అస్పష్టమైన, నిరుద్దేశపూర్వకమైన పద్ధతులలో ప్రదర్శింపబడుతుంది. అన్నిటికన్నా ప్రజా పోరాటాలకు, సంబంధించిన ఆచరణలో ప్రజా సంఘాల నిర్మాణ అవగాహనల తప్పుడుతనానికి సంబంధించిన విషయాలలో, బూర్జువా దృక్పథాలలో పద్ధతులలో అలవాట్లలో ప్రదర్శితమవుతుంది. ప్రతికేసులోను, ప్రతి కమ్యూనిస్టుపార్టీలోను నిర్దిష్టంగా ప్రదర్శితమైన మితవాద అవకాశవాదానికి వ్యతిరేకంగా నిర్దిష్టపోరాటాన్ని సాగించగలం.

మార్క్సిజం - లెనినిజం యొక్క ప్రధాన సూత్రాలకు ఊరికే అంటిపెట్టుకొనిఉండటంమాత్రమే చాలదని కూడా 12 దేశాల కమ్యూనిస్టు పార్టీల ప్రకటన ఇదే సమయంలో నొక్కి చెబుతుంది. ఈ సూత్రాలను ప్రతి దేశంలో నిర్దిష్టంగా అన్వయించవలసి యేనని, ఆ దేశ ప్రత్యేక స్వభావాలను పరిగణనలోకి తీసుకు రావాలనీ ఆ ప్రకటన తెలియజేసింది ఆ ప్రకటనలో ఇలావుంది:

"జాతీయ ప్రత్యేక స్వభావాలను శ్రామికవర్గపార్టీ నిర్లక్ష్య పరచడం, వాస్తవికతనుండీ, ప్రజలనుండీ విడివడి పోవడానికి తప్పనిసరిగా దారితీస్తుంది; సోషలిజంయొక్క ఆశయానికే నష్టం కలుగజేస్తుంది. మరొక ప్రక్క ఈ ప్రత్యేక స్వభావాల పాత్రను అతిశయోక్తిగా చెప్పడం, జాతీయ ప్రత్యేక స్వభావాల పేరుతో సోషలిస్టు విప్లవం గురించి, సోషలిస్టు నిర్మాణంగురించి, సార్వజనీన మార్క్సిస్టు - లెనినిస్టు తత్వాలనుండి దూరమైపోవడంలోకూడా సోషలిస్టు ఆశయానికి అంత హానికరమే".

మరో ప్రపంచయుద్ధాన్ని ప్రేరేపించేవారికీ, జాతీయ స్వాతంత్ర్య శత్రువులకూ, గుత్త పెట్టుబడిదారులకూ వ్యతిరేకంగా, ప్రతి పెట్టుబడిదారీ దేశంలోని అత్యంత అభివృద్ధి నిరోధకులకూ వ్యతిరేకంగా సాగించే పోరాటంలో, ప్రజల తక్షణప్రయోజనాలను కాపాడే పోరాటంలో ఒంటెద్దువిధానాన్ని, పిడివాదాన్ని పూర్తిగా వదలి అత్యంత విశాలమైన ఐక్యసంఘటనను కార్మికవర్గం నిర్మించాలి.

విప్లవంగూర్చి తీవ్రంగా యోచించే పార్టీ, ఈ ప్రముఖ కర్తవ్యాన్ని మరచిపోవడానికి వీలులేదు; పైకి చాలా తీవ్రంగా కన్పించినా వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం సంబంధంలేని పొల్లు నినాదాలు, పదజాలాలు ఉపయోగించి ప్రజానీకాన్ని ఐక్యపరచే కర్తవ్యాన్ని తద్వారా కుంటుపడ చేయజాలదు.

నవంబర్ 26వ తేదీన ఢిల్లీలోఅఖిలభారత ప్రజానాట్యమండలి ఆత్మగౌరవ శతాబ్ది సభలలో ఆంధ్రదేశం తరఫున "జాలరి" నృత్యంచేసి పత్రికల, ప్రేక్షకుల ప్రశంసల నందుకొన్న నంబత్ మహాత్ (విజయనగరం.)

విశాలాంధ్ర

పన్నెండుదేశాలప్రకటన ఈ సందర్భంలో ఇలా తెలియజేసింది :

"పిడివాదం, ఒంటెద్దు విధానం, మార్క్సిస్టు - లెనినిస్టు సిద్ధాంత అభివృద్ధిని అడ్డగించుతుంది; మారుతున్న పరిస్థితుల కనుగుణంగా సిద్ధాంతాన్ని సృజనాత్మకంగా అనువర్తింప జేయడాన్ని అరికట్టుతుంది; నిర్దిష్ట పరిస్థితులను అధ్యయనం చేయడానికి బదులు, ఊరికే ప్రామాణిక గ్రంథాలను ఉల్లేఖించడం, పుస్తకాలకు అంటిపెట్టుకొని వుండటం జరుగుతుంది. ఆవిధంగా ప్రజలనుండి పార్టీ వేరుపడటానికి దారితీస్తుంది. ఒంటెద్దు విధానమనే గూడు లోకి చురుకుపోయిన పార్టీ, ప్రజానీకంతో సంబంధం పోగొట్టుకున్న పార్టీ, కార్మికవర్గ లక్ష్య విజయాన్ని సాధించలేదు."

సోషలిస్టు పార్టీలలో కార్యాచరణ వ్యక్తిత్వ పనిచేయవలసిన ప్రాముఖ్యతను పన్నెండు దేశాల పార్టీల ప్రకటన తెలియజేసింది. అనేక సమస్యలపై సిద్ధాంతరీత్యాగల విభేదాలు అలాంటి వ్యక్తతకు అడ్డురాకూడదని కూడా ఆ ప్రకటన తెలియజేసింది.

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ వ్యక్తియొక్క ప్రధాన ప్రాముఖ్యాన్ని గురించి కూడా ప్రకటన నొక్కి చెప్పింది. ఇటీవల కాలంలో విధాయకంగా ఉండవలసిన ఈ వ్యక్తతను అనేక కమ్యూనిస్టుపార్టీలు తగినంతగా గుర్తించలేదన్న విషయాన్ని అంగీకరించాలి. అనేక కమ్యూనిస్టు పార్టీలలో బూర్జువా జాతీయవాదం పెంపొందిందని కూడా అంగీకరించాలి. దీనిని ఎదుర్కొనితొలగించాలి.

మార్క్సిజం - లెనినిజం ఎప్పుడూ మనకు శేర్పాదీ, ఇటీవల సంవత్సరాల అనుభవమూ, ఒక విషయాన్ని తిరిగి నొక్కి చెప్పింది ప్రతి దేశంలోను, అంతర్జాతీయ ప్రమాణంలోను కమ్యూనిస్టు ఉద్యమ వ్యక్తత, సంఘీభావం అత్యంత ముఖ్య అవశ్యకం ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమం ఇదివరలో ఆ అవశ్యకతను సాధించడానికి ఉపయోగించిన నిర్మాణ విధానం ప్రస్తుత చారిత్రక పరిస్థితిలో ఇక ఏమాత్రమూ ఉపయోగకరం కాదు. అందుచే పాతరూపాలను పునరుద్ధరించరాదు. కమ్యూనిస్టు పార్టీలన్నీ ఈ అంశంపై అంగీకరించాయి.

కాని ఇదే సమయంలో కమ్యూనిస్టుపార్టీలమధ్య సన్నిహిత సంబంధాల అవశ్యకతకుండే; అనుభవాన్ని, అభిప్రాయాలను ఎక్కువగా పరస్పరం తెలుసుకోవలసిన అవసరంవుంది. ఉమ్మడి సమస్యలపైన సమిష్టి ఆలోచనతోగూడిన కార్యాచరణ అవసరం వుంది. అక్టోబర్ విప్లవ 40 వవార్షికోత్సవాల సభలకు హాజరయిన సోదరపార్టీలతో చర్చల్లోపాల్గొన్న ప్రతివాడూ, అలాంటి సంబంధంయొక్క ప్రాముఖ్యతనుగూర్చి తమ వాస్తవిక అనుభవాన్ని పేర్కొని ఎక్కువ స్పష్టంగా నొక్కి చెప్పాడు

అక్టోబర్ విప్లవ 40 వ వార్షికోత్సవాలు, కమ్యూనిస్టుపార్టీల రెండు సమావేశాలు, ఆ విధంగా అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని సుస్థిరపరచాయి. ఇది గొప్ప ప్రముఖ పరిణామం. అన్ని దేశాలలోను శ్రమజీవులు సాగిస్తున్నపోరాటాలను బలపరుస్తుంది.

ఇటీవలి కాలంలో శాంతి, ప్రజాతంత్ర, సోషలిస్టుశక్తులు గొప్ప విజయాలను సాధించాయి. ఇంకా గొప్పవిజయాలు అవి సాధించనున్నాయి. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యత, నవంబర్‌లో మాస్కోలో స్థిరపడి తిరిగి నొక్కి చెప్పబడింది. ఐక్యత ఆ విజయానికి ఖచ్చితమైన గ్యారంటీలలో ఒకటి.

సత్తెనపల్లి

సత్తెనపల్లిలో ఇటీవల జరిగిన హరిజన దినోత్సవ సమయంలో ఊరేగింపు, ఆ తర్వాత బహిరంగసభ జరిగాయి. గుంటూరుజిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి హరిజన బాల-బాలికలకు పలకలు, సబ్బులు పంచారు. ఈ సందర్భంలో సహపంక్తి భోజనం, హరిజన కేరాలకు ప్రవేశం కూడా జరిగాయి.

కథానిక :

లోకం - పిచ్చిది

శ్రీ బి. నాదమునిరాజు

వడిబజారులో నాల్గురోడ్లు కలిసే కూడలిలో విరగబడి నవ్వులోంది పిచ్చి. పిచ్చిదాని వికటాట్టహాసానికి చిరునవ్వులు చిందిస్తోంది లోకం. పైల సంస్కారం లేకున్నా పొడవు తర్గన చిరోలాలు, గాజులుళ్ళపైని తీర్చి దిద్దినట్లుండే కనుబొమ్మలు, చిరదరహాసం పొడగూపకున్నా అందం చెదని అధరాలు, అక్కడక్కడా నల్లగా రక్తం చింది గడ్డకట్టుకున్న గాయాల తీరని చిహ్నాలు వున్నా ఒంటి పసిమి రంగు, ఒకవాడు మండి అందగత్తెనని అనుకోవటానికి ఆధారాలుగా వున్నాయి.

"హీ-హీ-హా-హా" పకపక రంగులోకి మారుతున్న చక్కని పలువరుసను చూస్తూగా బయటపడుతోంది.

ఆ వూర్లో ఆ పిచ్చిది కనుపించటం ఆనాడే ప్రథమం.

చుట్టూచేరిన జనాలు ఆనందాస్వాదన చాలనుకున్నారేమో వెళ్ళిపోతున్నారు జనం పలుచబడ్డారు కొందరికుర్రాళ్లు కొందరు మాత్రమే ఆమె నవ్వులో శ్రుతికల్పుతూ గెంతులేస్తున్నారు. పరీక్ష చేతిలోని సిగరెట్టు వూరికే కాలిపోతోంది. సరిగ్గా ఘంటం సేపటినుంచి అలాగే నిలబడివున్నాడు. దీనితంలో మతిభ్రష్టుల్ని ఎందర్నో చూచాడు అదంకాయాకాలాపంగానే కనిపిస్తోంది. నలుగురిలో పాటే తానుకూడ! కాని నేడెందుకో యీపిచ్చి అతనిలో వింత వూహల్ని లేపింది పిచ్చిదాని చరిత్ర తెలుసుకోవాలని అతని మనసు ఉవ్విళ్ళూరింది మళ్ళయేళ్ళు కూడ నిండని ఆవయస్సులో అంత అందమైన ఆవిడ అలా మారిపోవటానికి కారణమేమిటో కనిపెట్టాలనే తహతహా అతని బయలుదేరింది.

"పద! పోదాం!" అన్నాడు శరీమ్ కుమార్ మిత్రుడు రామం. రామం మాటలు వినిపించని వాడిలా "ఎవరో పాపం!" అన్నాడు శరీమ్ స్వతంగా అనుకున్నట్టు.

"పిచ్చిపట్టిన ఆడది! కనుపించటంలా?" విసుగ్గా అంటూ రామం శరీమ్ చెయ్యిపట్టుకు లాగాడు

"ఉండవోయ్! ఆవిడ - ఫేమిటో తెలుసుకోవాలి!...ఆమెనే అడుగుతేనో..." శరీమ్‌మాటలు వింటున్న రామం పెద్దగా నవ్వాడు "ఆవిడే చెప్పకలిగితే ఆమె పిచ్చిదేకాదు. పిచ్చిది కానప్పుడు ఆమెకథ వినవలసిన కుతూహలం నీకుండదు. 'పిచ్చి తుదిరింది, తలకు రోకలిచుట్టు' అంటే యిదేనేమో!" అన్నాడు.

శరీమ్ జవాబేమి యివ్వకుండానే అలానే ఆ పిచ్చిదానివైపు నిశ్చలంగా చూస్తూ నిలుచున్నాడు.

పిచ్చావిడ యేమనుకుందో యేమో నవ్వుతూనే యువకులిద్దర్ని సమీపించి, శరీమ్ కళ్ళలోకి సూటిగా చూస్తూ "ఓరి పిచ్చాడా! ఎందుకలా చూస్తున్నావ్! పో పో" అంది విసురుగా.

యువకు లిద్దరు మాటుమాట్లాడకుండా వెళ్ళిపోయారు.

ఆ రాత్రి రాత్రంతా శరీమ్‌కు నిద్రే పట్టలేదు. పిచ్చిదాన్నిగురించిన ఆలోచనలతోనే అతని మెదడంతా నిండిపోయింది. సాంఘికత, సంస్కృతి కల కుటుంబాన్నుంచి వచ్చినావిడ లాగేవుంది. బాగా చదువుకున్న సూచనలు ఆ మాటల్లో స్పష్టంగా అవుపిస్తున్నవి ఇంత అందమైన యువతి, యీ చిన్నవయసులో యిలా కావటానికి కారణమేమిటో! ఇదీ అతని ఆలోచన.

శరీమ్‌కుమార్‌ది అతి సున్నితమైన హృదయం. కష్టించవలసిన అవసరం లేకుండా మరో జాలరు తరాలవారి వరకు సుఖంగా బ్రతికేందుకు కావలసినంత యిచ్చి పోయారు పెద్దలు. అతడు చిన్నతనాన్నుంచి స్వాప్నికజగత్తులో విహరించేది అలవాటు చేసుకున్నాడు. పెద్దల అదుపులేని శ్రీమంతుల బిడ్డలందరి మాదిరిగా తయారుకాకుండా ఒక కూతన విశిష్టత్వాన్ని తెచ్చిపెట్టుకున్నాడు. అందుకు కారణాలెన్నో వున్నా ముఖ్యమైంది అతని సాహిత్యాభిలాష! దేశ విదేశ రచయితల గ్రంథాలు యెన్నో చదివాడు. విశ్వమానవ కళ్యాణానికి వెలుగుబాటలా కనుపించే ఆ గ్రంథాలన్ని పూర్తిగా మార్చాయి పాతికేళ్ళు దాటినా పెళ్లి వూసే యెత్తుకోలేదతడు. అతడుకూడ అప్పుడప్పుడు కథలు, గేయాలు వ్రాసి పత్రికలకు పంపిస్తూండేవాడు. వాటిల్లోకూడ అతని స్వాప్నికజగత్తే తొంగిచూస్తూవుండేది.

రామం అతని ప్రియమిత్రుడు. తోడునీడలా యెల్లప్పుడూ శరీమ్‌తో అనుచరించే అభిన్న మిత్రుడు.

ఆలోచిస్తున్న శరీమ్‌కేసిచూచి "ఒక మార్గముంది" అన్నాడు రామం. శరీమ్ జవాబివ్వకుండానే కనుబొమలు చిట్లించి "ఏమిటది" అన్నట్లుగా చూచాడు

"రేపొద్దుటే యీ పిచ్చావిడ ఫొటోను తీసి పత్రికలకి పంపుదాం. యీ వ్యక్తినిగురించి తెలిసినవారు మన అడ్రెస్ కనుక్కుని తెల్పుతారేమో బహుశా మనకు మిస్తామనికూడా క్రిందటే ప్రకటిస్తా!" అన్నాడు రామం

శరీమ్ సాలోచనగా తలవూపాడు.

రామం తనకిచ్చిన సలహా కు మిత్రుడు మారుమాట్లాడకుండా అంగీకరించినందుకు పొంగిపోయాడు

2

శరీమ్‌కుమార్ సూచనల ప్రకారం అతనిఫామిలీ డాక్టరయిన మధుసూధనరావు పిచ్చావిడ్ని బలవంతాన తెచ్చి తనహాస్పిటల్లో పెట్టుకున్నాడు. పెద్దగది, అన్ని సౌకర్యాలు ఆపడికి అమర్చబడ్డాయి ఒక పనివనిషి, ఒక నర్సు మామీపా ఆమె పక్కనే వుండేలా యేర్పాటు చేయబడింది. ఆమె ఫోటోలు తీసి పత్రికల్లో ప్రకటింపచేశారు. వెయ్యి రూపాయలు బహుమానమని పెద్ద శీర్షిక క్రింద ఆమెని గురించి తెల్పిన వారికి అని వ్రాయబడింది.

వారంరోజులు గడిచాయి సాయంసమయాల్లో రోజూ శరీమ్ మిత్రునితో నహా మధు హాస్పటల్లోకి వెళ్లేవాడు. డాక్టర్ ఆమె చర్యల్ని గురించి యేరోజు కారోజు వారికి తెల్పుతూండేవాడు. నర్సుతో అప్పుడప్పుడు యెంతో బాగా చక్కని యింగ్లీష్‌లో మాట్లాడుతుందని,...కాని వెంటనే విపరీతంగా నవ్వటమో, కెక్కెక్కి భోరున యేడ్వటమో సాగిస్తుందని డాక్టర్ చెబుతోంటే మిత్రులిద్దరూ ఆశ్చర్యపోయారు.

పదిరోజులు గడచినా ప్రకటనల ప్రభావం యేమీ కనుపించక పోయేసరికి విసుగుపడ్డాడు శరీమ్. మరో రెండురోజులు చూచి యింకో మార్గాన్నైనా అవలంబించాలని అనుకుంటూ రామంతో ఆ విషయాన్ని గురించే ప్రస్తావిస్తున్నాడు. అంతలోనే హాస్టలు జవాబొచ్చి కొన్ని వుత్తరాల్ని పత్రికల్ని అందించి పోయాడు.

అందులో మూడుత్తరాలు శరీమ్‌కెంతో ఆనందపరచాయి. పిచ్చావిడ అంటే గుసగుసన్నమాట, ఆమెతండ్రిది ఒకతనవ్రాసిన వుత్తరం ఒకటి. ఆమె మిత్రుడు వ్రాసిన వుత్తరం ఒకటి. ఒక డాక్టర్ వ్రాసినవుత్తరం మరొకటీను.

వారుముగ్గురు కూడ రెక్కలుగట్టుకు వ్రాలి ఆమెను గురించి తమకు తెలిసిన విషయాలు వివరిస్తామని వ్రాశారు. బహుమానపు ఆశకూడా వస్తే బేసిందని మిత్రులిద్దరు నవ్వుకున్నారు కంటే శరీమ్‌కుమార్ వారి ముగ్గురికీ ప్రత్యుత్తరాలు వ్రాశాడు. తామే వారిని వచ్చి కలుసుకుంటామని ముగ్గురికీ మూడు నిర్ణీత తేదీలు కూడ యిచ్చాడు.

3

విజయవాడ కృష్ణల

మేఘసందేశం

(కాళిదాస జయంతికి ఆకాశవాణి విజయవాడ ప్రసారం చేసిన ప్రత్యేక సంగీత రూపకం)

శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు

కవి :

కశ్చిత్కాంతా విరహగురునా స్వాధికారాత్ప్రమత్తః
శాపేనాస్తంగమిత మహిమా వర్షభోగ్యేణ భర్తుః
యక్షశ్చక్రే జనకతనయా స్నాన పుణ్యోదకేషు
స్నిగ్ధచ్ఛాయా తరుషు వసతిం రామగిర్యాశ్రమేషు.

బృందగానం :

కడచన్న మహిమలో కాంతావియోగ
కరిమలో వర్షభోగ్యము ప్రవాసమ్ము
శాపమ్ముగా పొంది సగము కృశించి
ధనపతి యానమిరిన యక్షుడరుదు
భూమిజాతాస్నాన పుణ్యోదకముల
రామగిరి వనసీమ రమ్యయిషివాటి
సురపొన్న తోపులో దురపిల్లు చుండె

యక్ష :

నీకుమాత్రము కాకపోయిన
కాకు కుంతయు లేకపోయిన
ఆ వసంతమ్మటులె కడచెను
నీవు లేకయె ప్రేయసీ ... నీవు లేకయె...
ఎదద వీల్చ వియోగ శాపము
ఒడలు కాలుచు గ్రీష్మశాపము
జగమె యడుగుచు నటుకొన్నది
జ్వాలతోరణ మాయ నలుగెడ...నీవు...
ఈ నిదాఘనిధి జాలిని
రేడ్చునొంటిగ మంచుకేర్పలయి
ఈ తనిని గుమ పౌరశమ్ములె
జాతపొదుకు శిఖల నమియును ... నీవు ...

బృంద :

కలదు మాకీ విప్రలంభము
కలతువు వినగ కథాప్రారంభము
కథిన శిక్షగా యక్షుని కెందుక
ఘటించె ధనపతి కాంతా విరహము
యక్షుని కాంతానురక్తి యెట్టిదో
శిక్షపడిన యపరాధ మెట్టిదో

కవి :

సుప్రోన్మత్త భ్రమర ముఖరాః పాదపా నిత్యపుష్పా
కాంతాశ్రేణీ రచిత దశనా నిత్యపద్మానలిన్యః
క్రీడోద్యద్దాశవన శిఖినో నిత్యభాస్వత్కలాపా
నిత్యజ్యోత్స్నా ప్రతిహతతమోవృత్తి రమ్యా ప్రదోషాః

బృంద :

ఎచట మత్తిల్లు తేంట్లతో నెదగు కుసుమ
సమయమమ్ములో భృత్యమ్ము; లెచట నంద
కములలో నిత్యకళలాడు రమణు లొంటు;
లెచట చాటిన కంఠమ్ము లెగసిపోడు
విరిసిన్నభారిన సింధమలో విహరియాడు
నింటి నెమరులు, వెన్నెల లెచట నిత్య
మై పరిఢవించు - నాయలకా పురమున
ప్రణయశాలులౌ యక్షదంపతులు వారె...

యక్ష :

నిలుమా సఖి నిలుమా కనకపు తామర లివిగో

ఆమె :

సరిసరి రావోయి, ఉపవన మందిర మదిగో

యక్ష :

నిలలేరులు పాదరిండ్లు త్వరగ దాటుచు ఆలయింపకు

ఆమె :

వసంతయు పరుగిడమే అలయకగా గణియింపకు

యక్ష :

ధరపతి సరసిని విరిసిన కనకకమలము లిచే
నా సేకుల కై సేకును నీ ధమ్మిల్లమునందున

ఆమె :

తరు లందున తురుమగ శేగిరమా అగుము రమంత
సిగ్గగు నాకేలా మనల శుకిపికములు కనినంత

యక్ష :

నిలుమా సఖి నిలుమా కనకపు తామర లివిగో

ఆమె :

నీ మనోహరములు నీ కనుకొలకులు
నీ పదిలంపులు నీ నడసొంపులు
కనకుండా నే మనగలనా, నాసఖి నినువిడి మనగలనా
నీ నుంగురులూ నీ నునుజేరులు
నీ వీణాశ్రుతి నీగళ మధురుతి
కనక వినక నే మనగలనా నా సఖి నినువిడి మనగలనా
నాకమ్మేలా, నందమేలా

ఇద్దరు :

మన ప్రేమయే మన ప్రేమయే

యక్ష :

అలకాపురి నవలతాంత మధువు లేలా
లలితాంగి నీ ప్రణయజలధిలోన లేలా

ఆమె :

అనురాగ డోలయందూగి తూగుదామా
ఆనందవారిధిని పాగిపోవుదామా...నా...

ఇద్దరు :

ఏ శామ్యపదవి యేనింక చాలు చాలు
లోకాలకెల్లి ఏకైక పదవి నీలు మన ప్రేమయే...

(హంసధ్వని నిశాదం)

రాజదూత :

మృత్యుడవుపోలె ప్రణయమ్ము మరగి భృత్య
ధర్మ మేమరి రాజాజ్ఞ తప్పినావు
కావున కుబేర శాపమ్ముచే వియోగ
తాపమున వత్సరము ధరాతలివినిగూలి
మహిమగోల్పడి మర్త్యుడై మనుదుగాక

(విషాదసంగీతం)

ఆమె :

దుస్సహమీ శాపమయ్యె దుర్భరము వియోగమయ్యె
నిస్సహాయుడే తానెటు నిగ్రహించుగోగడో!
దుస్తర మీ శాపమయ్యె వత్సరము వియోగమయ్యె
నిస్తుల ప్రణయుడే యెటు నిర్వహించుకోగలడో!
ఏల నాదు సౌందర్యము, ఏల నాదు తారుణ్యము
తనకు శాపకారణమ్ము, క్షణమున భస్మమ్ము కాదె
ఎవరు నన్ను పలుకరింతు రెవరు నన్ను పాడింతురు
ఎవరి ఉపవనీ బాల మయూరమ్ము నాడింతురు...

బృందగానం :

మితిమించిన ప్రణయలోలతా ప్రభు
సేవా విధిలో ప్రమత్తతా
ప్రభుశాపమ్మున పదచ్యుతి వత్సరప్రవాసము విధురగతి;
అలకాపురిలోన ప్రేయసీ ఆవల రామగిరిపని
ప్రియుండు
కడపంగ దగు దినాలెన్నో అని గడియించుచు
బ్రతుకీడ్చెదరు

యక్ష :

మొరసే మబ్బులతోనో, విరిసే పూవులపైనో
చరియించే చెలీ చెలీ మేను పులకించే నాచెలీ చెలీ
దివ్యలోకమునుండి దిగజారి దిగజారి
దేవతామూర్తీ నాచెలీ దేవతామూర్తీ నాచెలీ...
కలచే గాలులపైనో తలచే దారులలోనో
మరపించే నాచెలీ చెలీ మేను
మరపించే నాచెలీ చెలీ
దివ్యలోకమునుండి దిగజారి దిగజారి
దేవతామూర్తీ నాచెలీ దేవతామూర్తీ నాచెలీ...

కవి :

తస్మిన్నద్రౌ కతిచిదబలా విప్రయుక్తస్స కామీ
నీత్వా మాసాన్ కనకవలయ భ్రంశరిక్త ప్రకోష్ఠః

(ఉరుము)

బృందగానము :

వొచ్చిందా తిరిగి వొచ్చిందా
తొంగిచూసిన ముసుగు సిరికి పొంగిపోయే తొలిమేఘం
వొచ్చిందా తిరిగి వొచ్చిందా ... వొ ...
నల్లగ కరి యేస్గులబాలో కొల్లేటి కొంగలతీరో
అందాల మెరుపురథాలో కిందామీగాకు
నింగిరాలేయా పొంగిపొలేయా ... వొ ...
యేటిగొడ్డున మొల్లకుప్పా యెల్లుపరగా నవ్వింది
నవ్వుతూ తన కళ్ళా నవరసములూ కవ్వింది
తళుకూ మలుకులై కలపులారేపంగ...వొ...

కవి :

ఆషాఢస్యప్రథమ దివసే మేఘమాశ్లిష్టసానుం
వప్రక్రీడా పరిణతగజప్రేక్షణీయం దదర్శ ...

బృందగానం :

అరుదెంచె మింటిపై ఆషాఢ మేఘము
ఆ మేయిగలలతో శేషాహి శీరితో
ఆ రామగిరులపై ఆ తపోవనులతో
ప్రియశాంతనుభాని ఏడాదిప్రభాని
ఆగాగుమనియెను ఆషాఢ మేఘమనే ..

యక్షుడు :

మేఘమా మేఘమా
కంగల పుల్లో పొంగుపుల్లో
చెలగ యూర్పులో
కనలు వెండలో తేలుతూ
గగన మంటెదో ... మేఘమా !
వ పుటలలో కలలలో
పరులపరవయి
వెలుగు పొరలలో యిరులలో
తిరిగి వచ్చగయి
మరగు ప్రేమకుల్ నీ
కన్న దమ్ములన్నదమ్ములు ... మేఘమా !

కవి :

ధూమజ్యోతి స్సలిల మరుతాం సన్నిపాతః క్వ మేఘః
సందేశార్థాః కథ పటుకరణైః ప్రాణిభిః ప్రాపణీయాః
ఇత్యౌత్సుక్యాద పరిగణయన్ గుహ్యకస్తం యయాచే
కామార్తా హి ప్రకృతికృపణాశ్చేతనాచేతనేషు

(ఉరుము)

బృందగానం :

నీవు నిప్పు గాలి పొగల చేరిక నీరదమది యెక్కడ
ప్రాణులచే నను సందేశమ్ముల భారవహన మెక్కడ
ప్రణయార్తికి చేతనాచేతన వ్యత్యాసమెక్కడ

(ఉరుము)

యక్ష :

అమృత మధుర జీవనదా జలదా
అలకాపురి చనవోయి, నా
చెలికి ప్రణయ సందేశము గొనవో
అలకాపురి చనవోయి...

బృందగానం :

అలకాపురి చనవోయి జలదా, అలకాపురి చనవోయి

యక్ష :

ప్రణయదూతవు, ప్రాణదాతవు
విధుర హృదయ సంయోగవిధాతవు
రామగిరి వనుల, ప్రేమతాపసి
నేను యుండినని చెలికెంగిపుడు...
నర్మదమ్మునై ధర్మదీప్తులౌ
చంద్రశిలల విహరింపుడూ
సాంధ్యరాగముల వింధ్యసానువుల
చల్లనవము గ్రహింపుడూ...

బృందగానం :

అలకాపురి చనవోయి జలదా, అలకాపురిచనవోయి

యక్ష :

కొండ కొండ నీ వెండి మెరపులో
దండ దండ మల్లికలూ
కొలను కొలను పద్మనుల పలపులో
కొలన కొలన హంసికలూ...
ఉజ్జ్వల శంపానఖ చనవోయి
ఉజ్జయినిని గనవోయి...
మహా శాకుంతలీ నీవాశుల
మాధుర్యము గొనవోయి...
సుందర రమణీ తుంతల ధూప సం
గంధము చవి గొనవోయి
ఉజ్జ్వల శంపా నఖ...

బృందగానం :

రమ్మాయి జలధరా మదధరా
స్వాగతమ్మాయి అమృత ధారాధరా రమ్మాయి
ఉజ్జయిని ప్రేమసామ్రాజ్యాల నెలకంచు
ఊరూర ఇంటింట మాతృమోగనిమ్ము... ॥కు॥
ఆ మహాకాళు ఫాలాక్షి కాంతాయ
అభిసారికల పాదలాక్ష క్రాంతాయ
ఆనంద ధామాన నరయగా రమ్మ
ఆ మంద్రరవళి జాలాపించి పొమ్మాయి... ॥కు॥

(ఉరుము)

యక్ష :

కంగా విమల తరంగ భంగవతి
కళకంభీర మృదంగ మెలుగు నీ
హిమశైలమపై కిన్నెర కన్నెల
కరనర్తనల శంకీరవముల
కంగాధరు హృదయంగమ గాథల
కళకంభీర మృదంగ మెలుగు నీ
అమృత మధుర జీవనదా, జలదా
అలకాపురి చనవోయి...

బృందగానం :

అలకాపురి చనవోయి, జలదా అలకాపురిచనవోయి

యక్ష :

పూలతరులపై తీవలపై, గీ
తాలు పాడు మధుపావళులు
తండ తండములు తామర కొలనుల
తారెడు తరణరుతాళములు
నీడు కళమయో పురివిడ పాడుచు
ఆడెడు మత్త మయూరములు

నిత్యవసంతము నిత్యశాదము
అమర ధామ మలకాపురి...

బృందగానం :

అలకాపురి చనవోయి, జలదా అలకాపురి చనవోయి

కవి :

హస్తే లీలా కమల కులకే బాలకుందానువిద్ధం
నీతాలోధ్ర ప్రసవరజసా పాండుగండాననశ్రీః

బృందగానం :

కరమున లీలా కమలాలూ, ఈకల తెలిమొల్ల సుమాలూ
ముఖమునలపై లోధ్రరజాలు, శిఖలను విరియుమరకతాలు
చెవుల కోమల శిరీషాలు, సీమంతమున కడిమి పూలు
తలపగలమె అలకా నగరి, లలనావళి చక్కదనాల
వలపు లాలుకు తీయదనాలు...

కవి :

తత్రాగారం ధనపతిగృహోద్యత్తోరణాన్మందీయం
దూరాల్లక్ష్యం సురపతి ధనుశ్చారుణా తోరణేన...

యక్ష :

ధనపతి గృహమున కుత్తర
మున నాయిల్లు కలదు,
చెలి పెంచిన మందారము
కలకల హరిచిల్లె
మంగిరి తోరణమై నిను
చెంగట రమ్మనదో...

బృందగానం :

అలకాపురి చనవో, ఓ జలదా, ఓ జలదా...

కవి :

తన్వీ శ్యామా, శిఖరిదశనా, పక్వబింబాధరోష్ఠీ
మధ్యేక్షామా చకితహరిణీ ప్రేక్షణా నిమ్ననాభిః.

యక్ష :

అశ్రుసిక్త హరిణప్రేక్షి విరహాతప్త శ్యామ గాత్రి
అలస గమన సుమశోభల అతి నాజూకు మనుమా...

బృందగానం :

మేఘునికంటే మనసుముండేగుదమా మనము
అలకాపురి తన ప్రేయసి కలమా పెనుగుదము...

ఆమె :

ఏదూర నీవుకో, ఏ దివిన భూమినో
తలవిరగ మెళ్ళాళ్ళు ఎటుపైచునో విభుడు...ఏ
ఇంత తపియించి కృశియింతుగే నే నిందు
పరవాసియా ప్రాణపతి సౌఖ్య మెటులుందు...ఏ
మలయానిలుడు నేడు కలగి తిరుగాడునే
మదిని పొలిన యాశలకు రెక్కలాడుంచే
శాపావసానమ్ము కరిగ నేడే మెయి
గోదవై పారాణి గుమ్రుతులిక చాలేయి ...ఏ

బృందగానం :

మలయపవన సందేశములో
మదిని తోడు మధురాశలతో
రాగ లలిత మూర్ఛనలతో
మేఘ మంద్ర గర్జన లిగో

ఆమె :

జలదా, ఓ జలదా, ప్రియవాక్యము కలదా,
మలయానిల చలిత విమానమునపై నీ యాత్ర
కలదా రామగిరివనుల ప్రియునికుశలవార్త...జలదా

మేఘ :

ఓ శిరసౌభాగ్యవతీ, ఓ శాపార్త విరహిణీ
కనుమిదిగో నైకొను మిదిగో
నీ ప్రణయాశా విద్యుత్కాంతులు
నీ సఖు సందేశామృత ధారలు
రామగిరివనుల ప్రేమ తాపసిక
నీవలె సగమై నిరీక్షిగడవెడు

బృందగానం :

నీ సఖు సందేశామృత ధారలు
నీ ప్రణయాశా విద్యుత్కాంతులు
కనుమిదిగో, నైకొను మిదిగో...

యక్ష :

తీరిపోవులే మన శాపమ్ము
చేరవత్తు నిను నా ప్రియతమ
గిర గిర తిరిగే చక్రమేమి బలె
క్రిందుమీదులౌ సుఖదుఃఖమ్ములు
శాపమిక తీరు నెచ్చలీ శార్ఙ్గపాణి
భుజకళయనాగ పవళింపు పూర్ణిమేసి
లేచునాటికి; నెలలు జాల్గంక గడవ
నిందు శారదరాత్రులే నీకు నాకు

బృందగానం :

నీ సఖు సందేశామృత ధారలు
నీ ప్రణయాశా విద్యుత్కాంతులు
కనుమిదిగో నైకొను మిదిగో...

కవి :

తత్సందేశం జలధర మహో దివ్య వాచా వదన్తీ
ప్రాణాంస్తస్యా జనపదవధూ రక్షితుం యక్షభర్తా
ప్రాప్యోదన్తం ప్రముదిత మనాః పాపితస్థాన్యభర్తుః
కేషాం నస్యాదభిహిత ఫలా ప్రార్థనాభ్యుత్తమానామ్...

ఢిల్లీలో భారత ప్రజానాట్యమండలి
వార్షికోత్సవాలలో పాల్గొని
ఆంధ్ర ప్రతిభను ప్రదర్శించిన కళావేత్తలు

లోకం పిచ్చిది

[3 వ పేజీ తరువాయి]

లోకి వాయుకూర్చున్న వృద్ధుడొకడు జర్నిలోని కావ్యానించటం ఒకేమాడ జరిగాయి. పరస్పర పరిచయానంతరం వెంకట్రామయ్య తన కథనాన్ని యిలా ప్రారంభించాడు.

"సుగుణ నా రాణి బిడ్డ నెలకు వంద రూపాయలు సంపాదించే కలెక్టరేట్ ఆఫీసు గుమస్తాగా పని చేస్తూండే వాడ్ని. నాపిన్నవాడు చదివిన వీరేశలింగం రచనల ప్రభావమనండి, లేదా బ్రహ్మసమాజ సభ్యత్వ మహిమ అనండి, స్త్రీలకి విద్య అవసరమని, వారికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలివ్వటంలో తప్పేమీలేదని భావించే వాడ్ని నేను. అందుచేతనే నా నలుగురి బిడ్డలకు చదువు చెప్పించాను. పెద్ద బిడ్డ మెట్రిక్ పాసవటంతోనే నా ఆశయాలకి వ్యతిరిక్తమైనా విధిలేక నా అస్తంటూవున్న యింటిని తెగనమ్మేసి మూడుసేల కట్నంతో కలిగిన సంబంధమే ఘనంగా జరిపించాను. సుగుణ చురుకుతనము, మేధస్సు గమనించిన పుపాధ్యాయులు మెట్రిక్యులేషన్ పూర్తవుతూనే కాలేజి చదువు చెప్పించమని ప్రోత్సహించేశారు. పైగా స్కాలర్‌షిప్ వస్తుందనే ఆశకూడ వుండేది. సహజాతరాలైన నా భార్య గణుకులు, మర్యాదలు మీద ప్రేమేసుకునే నా బంధువుల అవహేళనము, ఇరుగు పొరుగుల విడ్డూరపు మాటలు నన్నడ్డలేదు. కాలేజీలో చేర్పించాను. ఒక సంవత్సరంపూడా గడిచింది. వస్తుందనుకున్న పుపకార వేతనం రాలేదు. దానిమీది ఆశతో ధైర్యంగా అప్పులు చేసినందువల్ల ఋణదాతల రాసికి యెక్కువయింది. ఇంట్లో పూటగడవటమే బ్రహ్మాండంగా వుంది. 'మిగతను మెతుకు లేకున్నా మీసాలకు సంపె గినూనె' అనే ఇరుగు పొరుగువారి యెగతాళులకి భిన్నుడై పోతూవుండేవాడ్ని.

చెప్తున్న వెంకట్రామయ్య కంఠం వృద్ధమైంది. ఆయన గొంతుకనిండా కన్నీళ్ళున్నట్లున్నవి. ఒకటి రెండు నిముసాలాగుకుని ఆ విషాదకరం అంచిలే మన్నట్లు తిరిగిచెప్పసాగాడు

"బాబూ! ఆనాటి విమయాతిబ్బరుంటే నా గుండెలు తడుక్కుపోతవి. ఆలంకరించుకుని కాలేజికి వెళ్తూ ఫీజు కోసం నా గదిలోకి వచ్చిన అమ్మాయికి యేమని చెప్పేది? ఎలా చెప్పేది? కాని తప్పదు. ఆ బిడ్డ ముఖం చూసేందుకు సిగ్గుతో నా దేహమంతా కుంచించుకు పోయిందంటే నమ్మండి!" తలవంచుకునే ఆమె చదువు ఆగటితో ఆగిపోయిందని చెప్పినప్పుడు— వెంకట్రామయ్యగారు మహా బాధపడ్డారు.

ఆ వృద్ధుని కళ్ళలో నీరు గిర్రుమతిరిగింది. సన్నని స్వరంతో తిరిగి ఆయన చెప్పారు.

"జీవితాన్ని గురించి పుస్తకాల్లో చదివేటప్పుడు, లేదా సినిమాల్లో చూసేటప్పుడు తమాషాగా వుంటుంది. కాని యథార్థ జీవిత ప్రాంగణాన అన్నీ ఒడిదుడుకులే, అన్నీ సమస్యలే! పరిష్కారమార్గాలు కాల్పనిక కథల్లో వాటంతటవి పుట్టుకరావు. నరికి దా మనమెంత గింజుకున్నా క్లిష్టతలు మరింత బిగుసుకపోతవి. కాలప్రవాహంలో రెండేళ్లుసాగిపోయింది. తర్వాత అమ్మాయికూడా పెళ్ళి కెదిగింది. లోకం కోడై కూస్తోంది. అందవతి, విజ్ఞానవంతురాలు — కాని ప్రయోజనం? ఆర్థికంగా అప్రయోజకుణ్ణయిన నా కడుపున జన్మించడమే ఆమె పాపం తుదకు..." వృద్ధుడి గొంతు బొంగురుపోయింది. శిరీష్‌కుమార్ కళ్లు కూడ చెమర్చాయి. రామం గట్టిగా నిట్టూర్పు విడిచాడు.

ఆయన తిరిగి అన్నాడు. "కాని కట్నం లేకుండా రెండో పెళ్ళి వృద్ధుడికి కట్టబెట్టి బాధ్యతనుండి తప్పించుకోవాలనుకున్నాను. మరో రెండు రోజుల్లో పెళ్ళి — కాని సుగుణ మాయమయింది. మా వంశ గౌరవమంతా మంటలిపోయింది. నలుగురిలో తలెత్తుకు తిరగలేకపోయాను. మరో రెండు మాసాలకు తెలిసింది. పుద్రాణుడు తనతోపాటు చదువుకున్న యింకకుడితో వున్నట్టు.

"అయితకపడ్డ పెళ్ళాడిందా?" అడిగాడు రామం.

వెంకట్రామయ్యగారు విచారంగా తల అడ్డం త్రిప్పారు లేదంటూ. "ఎక్కడో ఒకచోట సుఖంగావుంటే సంతోషించాలని వైకల్య ధైర్యం లేకున్న మనసులో కోరుకుంటూవుండేవాడ్ని. కాని అది కూడ నెరవేరిందికాదు. రిజిస్టరు మ్యారేజ్ చేసుకుంటానన్న వాడు మోసం చేశాడు. తర్వాత యేమైందో! లోకం కోపం నాపైన ప్రకటిస్తుందేమోనన్న భీతితో యెంతో బాధ, క్రోధం వున్నా ఆ అమ్మాయి పూనే యెత్తుకోలేకపు. పాపాత్ముణ్ణి" అనుచు కళ్ళనుండి అశ్రువులు జలజలా స్రవించాయి.

శిరీష్‌కుమార్ వృద్ధుణ్ణి ఓదార్చి త్వరలోనే సుగుణను చూడగలిగేలా చేస్తానని హామీయిస్తూ ఒక పచ్చనోటు తీసి వెంకట్రామయ్యగారి చేతిలో పెట్టాడు. వృద్ధుడెంతో బలవంతమీదటాని దాన్ని గ్రహించవాడు కాదు. మిత్రులిద్దరు ఆయనపట్ల శలవుతీసుకొని బయటికి నడిచారు.

4

శిరీష్‌కుమార్ మారిస్ మైనరీ కాలనుంటారు అరండల్ పేటలో ఒక యింటిమీద గదిలో. చిన్నచుట్టగావున్న చిన్నభవన మది. చుట్టూ కాంపౌండు, ఇంటిముందు చిన్న తోటలో వివిధ జాతుల గడ్డి సమాంతరంగా కత్తిరించబడివుంది. పూలమొక్కలు అందంగా అమర్చబడి వున్నాయి. సింహద్వారానికి జాజిమల్లెలు అందంగా అర్చికలై అల్లుకుని వున్నాయి. హాల్లోనే కూర్చొని పేపర్ తిరగేస్తున్న రమణరావు శిరీష్ రామాల్ని చిరునవ్వుతో ఆహ్వానించాడు.

ఇష్టాగోష్ఠుల తర్వాత రమణరావు సుగుణకి, తనకిరువు బాంధవ్యాన్ని యిలా చెప్పాడు.

"ఆమె విషయం తెలుసుకుంటే హృదయమే కాదు, శరీర మంతా బాధతో తల్లడిల్లి పోతుంది. వైద్యశాలందూ చూచుకోనివ్వనిది యాతన కత్వం! ఫలితా లేలా వుంటాయో అనే విచక్షణా జ్ఞానం - యెలావుంటే యేమనే భావన చేయని తత్వమూ అతిసహజమైన లక్షణ మనుకుంటాన్ను ఆ దశలో. సుగుణ కాలేజీలో నా క్లాసుమేట్. ఆమెని నేను ప్రేమించాను. దోషిగా కథనాన్ని చెబుతున్న యీ నాటికీ హృదయంమీద చేయి వేసుకుని ధీమాగా చెబుతాను మిస్టర్ గారూ! ఆమెను హృదయపూర్వకంగా ప్రేమించాను. లాకుపుంచుల తరకైనా ఆమెతో కలసి ప్రయాణం సాగించాలనే ఆశాటి నా జీవితకాలం. ఆమె సాన్నిధ్యం లభించకపోతే బ్రతుకలేనేమో నని మూడ బాధపడ్డాను. ఏలాగైనా సేమం ఆమె ప్రేమను సాధించాను. ఒంటరిగా యెన్నో మాట్లాడి జీవితంలో విడిపోరాదని, యెన్ని కష్టాలు తప్పినా యోధంగా ధైర్యంగా నిలబడాలని బాసలు చేసుకున్నాం. మరి కాస్త కళ్ళ ఆమె ఆర్థిక పరిస్థితులవల్ల నాకేలేక రావటం మానుకుంది. అయినా అడపా తడపా కలుసుకుంటూనే వుండేవాళ్ళం. నెమ్మదిగా మా కాన్నకు నచ్చజెప్పి ఆమెను వివాహమాడుతానని వాగ్దానం కూడ చేశాను. కాని మా ఆశలు నిరాశలయ్యాయి. మాకాన్న మాతరాలూ అంగీకరించలేదు. పైగా గోడల్లాంటి ఆర్థిక అంతరాలు మా ప్రేమకు అడ్డుగా నిలవాయి. నా మొండిపట్టుదల కదలక పోతే తన ఆస్తిలో చిల్లిగవ్వయైన నాకు దక్కనట్టని మా కాన్న, ఆత్మహత్య చేసుకు పస్తానని మా తల్లి లెకెం చాడు. అయినా నేను లొంగిపోలేదు. ఒక రోజు సుగుణ కన్నీళ్ళతో మన్ను కలుసుకుంది. ఒక వృద్ధుడితో తన వివాహం నిశ్చయమైందని చెప్పి భోరున యేడ్చింది. ఆమెని ఓదార్చాను. ధయ పడవద్దని ధైర్యం చెప్పాను. అన్ని అవాంతరాల్ని అధిగమించాలని, నమ్మిన ఆశయాన్ని నెరవేర్చుకోవాలని కృతనిశ్చయుడనై వున్నాను. దాని ఫలితమే మద్రాసుకి పారిపోవడం - రోజులు గడిచేకొద్దీ ధన వ్యయమీద మా కున్న ప్రగాఢ విశ్వాసం దెబ్బతింది. నేను తీసుకెళ్ళిన నూడువందల రూపాయలు యెంతో జాగ్రత్తగాఖర్చుపెట్టుకున్నా రెండు నెలలకి మించి చాలిందికాదు. ఎక్కడపని, దిగడపని ప్రతి ఆఫీసును సందర్శించుకున్నాను. కాని ఫలితం లేక పోయింది. రోజు రోజుకీ నాలోని ఆత్మవిశ్వాసం అడుగంటి పోతోంది. పిచ్చిపట్టిపోతుందా అనేలా కయారయ్యాను. ఎన్నోసార్లు భోరుమని యేడ్చానుకూడ. కాని - సుగుణ నన్ను తన ఒడిలోకి తీసుకుని ఓదారుస్తోంటే - అబ్బ! మరచిపోలేను శిరీష్‌కుమార్ గారూ!" ఆగాడురమణరావు.

శిరీష్‌కుమార్ లేతహృదయం ఎందుటాకులా విలవిల్లాడింది. రమణరావు తిరిగి ప్రారంభించాడు. "పూటగడవటమే మహాకష్టమైంది. దారిద్ర్యమంటే యేమిటో యేగాడూ యెరుగనని నేను తల్లడిల్లిపోయాను. ఆమె ఓదార్పులు, పూరడింపులు ఆత్మవిశ్వాసాన్ని పూరించేలావున్నా ఆశలి శావలేవుగదా! ఏమైనాసరే తండ్రిని

(మిగతా రేపటి సంచికలో)

సినిమా

అరుణా ఫిలిమ్స్‌వారి

బొమ్మల పెళ్లి

కథా సంగ్రహం

"బొమ్మలపెళ్ళి" చేస్తూ స్నేహితులతో ఆడుకుంటూ పాడుకుంటూ వుంటుంది సుబేదార్ సింహాద్రికూతురు సరోజ. ప్రక్క మైదానంలోంచి ఫుట్‌బాల్ వచ్చిపడింది. దానికోసం వచ్చిన సూర్యాన్ని సరోజ చూస్తుంది. ఇద్దరూ ప్రేమించుకుంటారు.

పకీరు పేరయ్య తనకొడుకు సూర్యం కోసం పెళ్ళి సంబంధం మాట్లాడుతూంటాడు. భార్య ఎంతమాత్రం వీలు కాదంటుంది. తన తమ్ముడి కూతురు బుల్లెమ్మనే తన కొడుక్కు చేసుకోవాలని ఆమె కోరిక.

ఎవరన్ని చెప్పినా సూర్యానికి సరోజతోనే ఆవుతుందని పెళ్ళికిట్నాలు అడిగేవారి దగ్గిర తగాదా పెడుతుంది పార్వతమ్మ. పెళ్ళాన్ని వదలిపెట్టేయమంటుంది కొడుకుని. సూర్యం వల్లకాదంటాడు. తల్లి తరఫున మామగారికి క్షమాపణ చెప్పుకుని "చేపట్టిన భార్యను విడిచిపెట్టనివాడే మగవాడు, మానవుడు" అని చెపుతూ సరోజతోనే ఇంటికొచ్చేస్తాడు సూర్యం.

సరోజను సాధించటం మొదలు పెట్టారు పార్వతమ్మ, భద్రమ్మలు. భార్యపడే బాధలు సహించలేక సూర్యం తల్లికి ఎదురుతిరుగుతాడు. తను తన భార్యతో వేరే కాపరం పెడతానంటాడు. ఆ సలహా రక్తపు పోటులో బాధపడుతున్న వకీలు పేరయ్య, తల్లిగారు మనుమలక్కూడా రాకీకి ప్రయత్నిస్తాడు. లాభంలేకపోయింది. ఇలాగే ఒకరోజు తగవు జరగకూడదని రక్తపుపోటు ఎక్కువై, సంసారం చీలిపోకుండా వుండేందుకు గాను "ఏమైనాసరే తల్లి మాట జవదాటను" అని సూర్యంచేత ప్రమాణం చేయించుకుని ప్రాణం విడుస్తాడు పేరయ్య. తనకత్తికి అడ్డులేకపోయింది పార్వతమ్మకు. పండగపూట అందరూ ఆడుకుంటూ పాడుకుంటూ ఆనందం వుంటే సరోజనుమాత్రం తిండి పెట్టకుండా ఎండపెడుతుంది.

వకీలుగారింటికి పండగ ఫలహారాలు తీసుకువచ్చిన సింహాద్రిగారింటి పని మనిషి, మంగ సరోజ బాధలుపడుతూ పస్తులుంటున్న సంగతి సింహాద్రితో చెబుతుంది. తండ్రికిదుఃఖ తట్టుకోలేకపోయింది. కోపంతో బయల్దేరిస్తాడు పార్వతమ్మ వద్దకు.

వాకిట్లోకి వచ్చిన బుల్లెమ్మతో సూర్యం మాట్లాడుతూ అని అవమానిస్తుంది పార్వతమ్మ. అవమానాన్ని భరించలేక తన బిడ్డను తనింటికి పంపించమంటాడు సింహాద్రి. అదనుకోసం ఎదురు చూస్తున్న పార్వతమ్మ భద్రమ్మ సాయంతో సరోజను ఇంట్లోనుంచి తన్నేస్తుంది.

సూర్యాన్ని రాజీపెట్టి బుల్లెమ్మతో వేసుకోమని కోడతుంది పార్వతమ్మ. సరోజను మరచిపోలేని సూర్యం కాదంటాడు. కాని పార్వతమ్మ పోరుపెట్టడం మానలేదు.

ఇటుచూస్తే భార్యకిచ్చిన వాగ్దానం, అటుచూస్తే చావు సమయంలో తండ్రికిచేసిన ప్రమాణం, పైగా రెండవపెళ్ళికి తయారు కమ్మంటూన్న తల్లిపిలుపు, అన్నీ ఒక్కసారి సూర్యాన్ని చుట్టముట్టేస్తాయి. చాలా బాధపడతాడు. ఆకంగారులో కేండ మీదినుంచి కిందకిపడిపోతాడు. పెద్ద దెబ్బ తగులుతుంది.

సరోజ కీవార్త తెలిసింది. వెంటనే బయల్దేరింది భర్తవద్దకు. వాళ్ళ అన్యోన్యప్రేమనుఅర్థంచేసుకుంటాడు. పార్వతమ్మ ఎన్ని దెప్పిపొడుపులు పొడిచినా తలవొంచుకొని ఇంటికి వస్తాడు. కన్నబిడ్డ కాపురం బాగు ఎడుతుందనే వుద్దేశంతో వున్న ఇల్లూ, పెన్షనూ తెగనమ్మి, కాపలిసి వన్నీ కట్నాలూ, నుంచూ ఉంచుకొని అల్లుడింటికివచ్చేశాడు సింహాద్రి.

ఎలాగైనాసరే కోడలిని ఇంట్లో నుంచి వెళ్ళగొట్టాలని పూనుకుంటుంది పార్వతమ్మ. నానాబాధలు పెడుతుంది.

ఏమయినాసరే తన భర్తనువదలి వైకుంఠానికి వెళ్ళనివట్టుపడుతుంది సరోజ. పార్వతమ్మ రాక్షసిగామారి కోడల్ని దిగులుతో క్రుంగిపోయేలాగు చేస్తుంది. చివరకు కోడలు చావటానికి దోహదం చేస్తుంది.

1958 లో తెలుగు చిత్రరంగం

1958 లో విడుదల చేయడానికి ఇపుడు నిర్మాణంలో మొత్తం 40 చిత్రాలు ఉన్నాయి. ఇంకా 15 చిత్రాలు స్క్రిప్ట్ దశలో ఉన్నాయి.

నిర్మాతలు కొత్తవారు చాలామంది కలనచిత్ర రంగంలోకి వచ్చారు.

1957 జనవరిలో నిర్మాణంలో ఉన్న సంఖ్యకన్నా ఈ సంఖ్య ఎక్కువే. ఇందులో చాలా కథాచిత్రాలే వున్నాయి.

పెద్ద నటీనటులను దృష్టిలో పెట్టుకొని వ్రాసిన కథలకు, వారు సకాలంలో అందుబాటు కానందువల్ల చాలా చిత్రాల నిర్మాణం ఆలస్యం అవుతుంది.

నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, నటీనటులు, కొన్నికొన్ని మూలాలుగా ఎక్కువ కేంద్రీకరణ జరుగుతోంది.

కథా రచన, సంభాషణలలో మార్పు కనపడటంలేదు. సాంఘిక చిత్రాలలో చాలావరకు ఘటనలు, వాతావరణం, కథాచిత్రణ ఒకే మూసలో పోసినట్లు ఉంటున్నాయి.

జానపద చిత్రాలకు బాక్సాఫీస్ సూత్రంమినహా మక్కువ మొదలు ఉన్నట్లు కనపడదు. జగదేకవీరుడు అతిలోక సుందరి, పక్షులు, కత్తియుద్ధాలు, ధర్మశాస్త్రాలను అనర్గళంగా అనుసరించడం జానపదాలకు మూలంగా కనపడుతున్నాయి.

కనీసం ఈ చిత్రాలకు తెలుగు వాతావరణం కల్పించడం, ప్రాచీన కథిలాలు, చారిత్రక ప్రతేశాలు, మనోహర ప్రకృతి దృశ్యాలు ఉపయోగించుకొని కంటోలంగా జానపద చిత్రాలను తీయడమైనా జరగలేదు.

మరికొన్ని చిత్రాలలో మానవసంబంధాలను చిత్రించే ఘటనలలో వైవిధ్యం వున్నా, కథ హుషారుగా నడిపినా, ఇతివృత్తాన్ని ఆధారపరచుకొన్న వాతావరణం, పృథ్వీశ్వరులాలు (లూశేమన్స్) మాస్టు తేలిపోవడం కలవు చెప్పుతింటున్నాయి.

ఈ విషయం రచయితలు ఆలోచించడం అవసరం.

అన్నిటికన్నా ఇతర భాషలలో నుంచి చిత్రాలను మూలం నుంచి కథలు, నవలను అయువు టున్నాయి. అందుచే సినిమాకు ఉపకరించే ఉత్తమ కథల, నవలల సృష్టికి నిర్మాతలు, దర్శకులు ప్రోత్సహించాలి. ముఖ్యంగా కొత్త రచయితలకోసం అన్వేషించాలి.

తమదృష్టిలో పెట్టుకొన్న నటీనటులు జాబితాకు అనుకూలంగా కథలు వ్రాయించడంగాక, మంచి కథలను ఎన్నుకొని, వాటికి తగిన నటీనటులను—కొత్తవారినైనాసరే ధైర్యంగా ప్రవేశపెట్టి — చిత్రాలను జయప్రదం చేయవచ్చు. గత సంవత్సరంలో కొన్ని చిత్రాలు విడుదలకు నోచుకోకుండా జయం పొందాయి. ఈ విషయాన్ని రచయితలూ, నిర్మాతలూ శీఘ్రంగా ఆలోచించాలి.

తమిళ చలన చిత్రరంగం

1958 లో విడుదల చేయడానికి సంకల్పించిన చిత్రాలు 82 నిర్మాణంలో ఉన్నాయి. ఒకదానికి తప్ప మిగతావాటి అన్నిటికీ పేర్లు ప్రకటించారు. మొత్తం 168 చిత్రాలకు పెట్టబడులు వచ్చినట్లు తెలుస్తోంది. అయితే నటీనటులకై ఒత్తిడి ఫలితంగా ఏది ఎప్పుడు విడుదల అవుతుందో తెలియదు. చిత్రాలసంఖ్య పెరిగినా, నటీనటుల తీరుబడి కొరతవల్ల, స్టూడియోలుకూడా తగినంతపని ఉండటం లేదట.

రాజమండ్రిలోను, కైకలూరులోను క్రొత్త హాలు లు

పులపర్తి వెంకట సూర్యనారాయణగారు, పి. వి. ఏ. యల్. ఆర్. కృష్ణానందరావుగార్లు నిర్మించిన రాజమండ్రిలోని స్వామిటాకీసు 10 వ తేదీన, ఇండో రమ్యను సంయుక్త నిర్మాణం పరదేశి చిత్రంతో తెనాలిలోని మహమారీ టాకీసును 11 వ తేదీన ప్రారంభించబోతున్నారు. వీరు నిర్మించుతున్న రాజమండ్రిలోని మహమారీ పిక్చర్ ప్యాలెస్ త్వరలో నిర్మాణం పూర్తి అవుతుందని తెలుస్తోంది.

మినర్వా అర్జునియేటరు భీమవరం

ఈ నెల 6 వ తేదీ ప్రారంభించుతారని తెలుస్తోంది. శ్రీ యర్రా నారాయణరావు (ఉప్పులూరు) ఈ హాలును నిర్మించారు.

సంక్రాంతి చిత్రాలు

రవి ఫిలిమ్సువారి "కొండవీటి దొంగ" అరుణాచారి "బొమ్మలపెళ్ళి" అశోకా పిక్చర్స్‌వారి "భూకైలాస్" సారథి స్టుడియోస్‌వారి "ఎత్తుకు పైఎత్తు" గత 10 సంవత్సరాలలోను సంక్రాంతికి ఒకసారి నాన్లు కొత్త చిత్రాలు విడుదలకటం ఇదే ప్రథమం. ఈనెల జనవరి 24 వ తారీఖున నిర్మించుతున్న దేవరుండంకరి విడుదలవుతుందని తెలుస్తోంది.

కొండవీటి దొంగ

(కథా సంగ్రహం)

రఘుపతి అనే దుర్మార్గుడు శ్రీలోలుడై నిత్యం దుర్వ్యవహారాలు జరుపుతూ డబ్బులోసం రైతులను పీడిస్తూ, తన అన్నగారి ఆస్తిని కూడా స్వాధీనం చేసుకున్నాడు. ఒకసారి అన్నగారు వచ్చి యీ అన్యాయాలు ఆపమని రఘుపతిని కోరి అతనిని దుర్వినియోగం చేసే ఆస్తి తనదని అది తన బిడ్డకు చెందవలసివుందని రఘుపతిని హెచ్చరిస్తాడు. రఘుపతి అన్నగారి మీద ఆగ్రహించి, అన్నగారి కొడుకును హత్యచేయవలసిందిగా అనుచరులకు ఆజ్ఞపిస్తే, ఆ పని తంత్రం అన్నగారు తెలుసుకొని, బిడ్డను తీసుకొనివెళ్ళి తన చెల్లెలు లక్ష్మికి అప్పగించి తాను అడవులలోనికి పారిపోతాడు. రఘుపతి అగ్రశ్రేణి కాపీలమధ్యలోకి వచ్చి చెల్లెలైన లక్ష్మి యింటిమీద పడతాడు. లక్ష్మి, ఆమె భర్త చలపయ్య, వారి అమ్మాయి పంచజాన్ని అన్నగారి కొడుకునూ రక్షించడం కోసం యిల్లు వదలి పారిపోతారు. కొండల ప్రాంతంలో వన మూరుమూల ప్రదేశంలో కాపురం పెట్టి బిడ్డనిద్దరినీ పెంచుతూంటారు. యీ విధముగా రోజులు గడిచిపోతున్నాయి. వీరి కోసం వెతుకుతున్న రఘుపతిమనుషులు ఆఖరికి వీరి ఆచూకీ తెలుసుకొని, ఆ బిడ్డనీ యెత్తుకొని పోతూండగా అంధ్రవాడు కొండ చరియనుండి క్రిందికి పడిపోతాడు. అదృష్టవంతుడు పంచజాన్ని చూడడానికి యాత్రిస్తూండగా ప్రోగుపడిపోతున్న పరుగెత్తడం అతనికి చెప్పకుండా మనిషి పంచజా ఏడ్చుటకని ఆ అమ్మాయిని రక్షించి తన ఇంటికి తీసుకుపోతాడు బిడ్డలిద్దరికీ ఏభయోరంజాగిందో వన్నభయంతో, లెంకతో వారిద్దరం వెనుకకుతూవున్న లక్ష్మి, చలపయ్య కూడా మరణిస్తారు. ఇన్నడక వేసుకొని పోతాను.

కొంతకాలం గడుస్తుంది. రఘుపతి అన్నగారు కొండగుహలలో జీవిస్తూ, యింతకుముందు ఆ ప్రాంతములోనే యుండి న్యాయంకోసం, ధర్మంకోసం తన ప్రాణాలను బలిచేసిన "కొండ వీటి దొంగ" అనే పేరుగలవేళతో ఒక కూటమిని తయారుచేస్తాడు. రఘుపతి ప్రజలపై జరుపుతున్న హింసా కాండను ఎదుర్కొనడానికి పూనుకొంటాడు.

అన్నగారికొడుకు అడవులలోపెరిగి పెద్దవాడై, శౌర్యసాహసాలతో ఆరితేరి మహావీరుడుగా తయారయ్యాడు. అతడు తన తండ్రిని కలుసుకొంటాడు గాని, తండ్రి కొడుకులని తెలుసుకోకుండా వారిద్దరూ పోరాడతారు. తండ్రి అతని బలపరాక్రమాలకు మెచ్చుకొని, కొండవీటి దొంగ మనాకు జాగుకడుగా అతన్ని నియమించుతాడు.

కొండవీటి దొంగ పంచజాన్ని రఘుపతి మనుషులనుండి రక్షిస్తాడు వారిద్దరూ బావామరదళ్ళు చిన్నతనాటి స్నేహితులని తెలుసుకోకుండానే ప్రేమించుకుంటారు.

లక్ష్మి అశోకబోట్లు తిరిగి అష్టకష్టాలుపడి ఆఖరికి తన మూతురు పంచజం చేతనే ఆదరించబడుతుంది. తల్లీ కూతుళ్ళని తెలియక పోయినా వారిద్దరిమధ్య ఎంతో అన్యోన్యత, అనురాగం పెంపొందుతుంది.

కొండవీటి దొంగ మారువేషంతో రఘుపతి మనుషులోపలికి వారికి మోసగిస్తాడు. రఘుపతి మనుషులు పట్టబడుతుంది. కొండవీటి దొంగ పారిపోవాడు. తండ్రిని కలుసుకుంటాడు. లక్ష్మి, పంచజం- తాము తల్లీ కూతుళ్లమని తెలుసుకుంటారు.

కథ సుఖాంతం అవుతుంది.

పొన్నలూరివారి శోభ

పొన్నలూరి బ్రదర్స్‌వారి "శోభ" త్వరలో విడుదలచేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. మరొకప్రక్క "దైవబలం" (తెలుగు, తమిళం) చిత్రానికి పాట్ సన్నాహాలు చేస్తున్నారు ఇటీవల దైవబలంలో పనిచేస్తూ పాటను రికార్డు చేశారు. శ్రీ ఆత్రేయ సంగీత దర్శకులుగా పనిచేస్తున్నారు.

నరసరాజువారు నిర్మించిన 'తలవంచని వీరుడు'

ఈ చిత్రం తాలూకు సినిమా పనులన్నీ త్వరగా ప్రకటించుతారని తెలుస్తోంది.

ఫిబ్రవరి విడుదల

కృష్ణ గారడి, అన్నదమ్ములు, చిత్రం విడుదలవుతాయని తెలుస్తోంది.

5 కోట్ల వ్యయంతో నిర్మించిన తిరువళ్ళువర్ జిల్లాలోని మనివుత్తుర్ ప్రాజెక్టుకు ఈ నెల మూడవతేదీన ప్రారంభోత్సవం జరిగింది.

అక్టోబరు 6 వ తేదీనుండి 15 వ తేదీవరకు అహ్మదాబాద్‌లో నిర్వహించబడిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జాల్గరకుమహాసభ జరిగింది. ఈ మహాసభలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎ డాంగే "ట్రేడ్ యూనియన్లు - వలసవిధాన అంత్యదశ" అన్న ఈ నివేదికను ప్రవేశపెట్టారు. నివేదికను మహాసభ ఆమోదించింది.

వలసవిధానం క్రింద ఉంటూ స్వాతంత్ర్యం పొందిన దేశాల్లోను, ఇంకా రాజకీయ స్వాతంత్ర్యంకొంత, సర్వంకుమధ్య కాలాలతోనూ పోరాడుతున్న దేశాల్లోను కార్మికవర్గ ప్రస్తుత కర్తవ్యాలను ఈ నివేదికలో శ్రీ డాంగే పొందుపరచారు. ఇందులో మొదటితరహాకు చెందిన దేశాలు భారతదేశం, ఇండోనేషియా, సూడాన్, ట్యునీషియా, మొరాక్కో, ఘనా, మలయా మొదలైనవి-లేదా స్వతంత్ర్య ప్రభుత్వాలు కల్గిఉంటూ లాటిన్ అమెరికా దేశాల్లోవలె సామ్రాజ్యవాదుల వత్తిడికి లేదా కంట్రోలుకు లోనయ్యే దేశాలు.

రెండవ తరహాకు చెందినవి రాజకీయ స్వాతంత్ర్యం కొరకు, జాతీయ సర్వాధికారంకొరకు యింకా పోరాడుతున్న దేశాలు ఆల్జీరియా, సైప్రస్, కెన్యా మొదలైనవి.

ఈ రెండు తరహాల దేశాల్లోను కార్మికవర్గ ఉద్యమ యొక్క రాజకీయ కర్తవ్యాలు ఏమిటి? దేశశ్రేయస్సు, కార్మికవర్గ శ్రేయస్సు ఈ రెండు కర్తవ్యాలను దృష్టిలో పెట్టుకొని కార్మికవర్గం కృషిచేయాలి. ఏ ఒక్కటీ ప్రధానమనుకున్నా, లేదా నిర్లక్ష్యంచేసినా కార్మికవర్గమే కాదు దేశంకూడా నష్టపడుతుంది. మొదటి తరహా దేశాలు, రెండవ తరహా దేశాలు కూడా ఆర్థికంగా వెనుకబడినవే. తమకు విశ్రాంతికి వ్యతిరేకంగా పోరాడవలసినవే. అయితే రెండింటి స్వభావాలూ ఒకటికావు, రెండింటి పోరాటాలూ ఒకేరూపంలో ఉండవు.

మొదటి తరహా దేశాలు రాజకీయ స్వాతంత్ర్యంపొందినట్టివి. ఇవి త్వరగా ఆర్థికాభివృద్ధి జరిగేందుకవసరమైన ప్రణాళికలను అమలు జరపడం ద్వారా వలస దోపిడీ అవశేషాలను నిర్మూలించాలి. రెండవ తరహా దేశాల్లో అంటే యింకా రాజకీయ స్వాతంత్ర్యం పొందని దేశాల్లో సామ్రాజ్యవాదులతో ప్రత్యక్షంగా పోరాడి వలస పరిపాలననుండి విముక్తి సాధించాలి.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలలో అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసేప్పుడు రెండు సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఒకటి: తమ ఆర్థిక వ్యవస్థపై సామ్రాజ్యవాదుల యాజమాన్యాన్ని, విశేష సొత్తు పెట్టుబడిదారుల దోపిడీని నిర్మూలించాలి. రెండు: సత్వరపారిశ్రామికాభివృద్ధికి అవసరమైన యంత్రాలు, సాంకేతిక పరిజ్ఞానం సంపాదించాలి. అయితే ఈ దేశాల్లో జాతీయ పెట్టుబడిదారీవర్గ యాజమాన్యం క్రింద అధికారానికివచ్చిన ప్రభుత్వాలు తమ దేశఆర్థిక వ్యవస్థపై సామ్రాజ్యవాదుల పట్టును, విశేష పెట్టుబడుల దోపిడీని నిర్మూలించడానికి సుముఖత కాదు. అందుకు వెంటనే చర్యలు తీసుకోవు. పైపెచ్చు తమ అభివృద్ధి ప్రణాళికలకు సామ్రాజ్యవాదులు సహాయం చేస్తారని ఆశించుతారు. కాని ఎప్పుడైతే వలసరాజ్యాధిపతులు ఆర్థిక సహాయం పేరుతో ఆయా దేశాలమీద పెత్తనం చేయడానికి కొత్త బురఖాలు ధరిస్తారో అప్పుడు తమ దేశాలు తమ స్వంత మార్గంలో అభివృద్ధి చెందడానికి వీలు లేకుండా పోతున్నదని గుర్తిస్తారు. పెట్టుబడులపై ప్రభుత్వ యాజమాన్యం అవసరమని తెలుసుకుంటారు.

ట్రేడ్ యూనియన్ ఉద్యమం తన పరివర్తనకు ఏవిధంగా దోహదం చేయగల్గుతుంది? సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా కొత్తరూపంలో జరిగే ఈ పోరాటంలో నిర్వహించవలసిన పాత్ర ఏమిటి?

ఈ దేశాలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే జాతీయసంపద వృద్ధిచెందుతుందనీ, తామునూ దాని అభివృద్ధి చెందుతామనీ కార్మికవర్గం గ్రహించాలి. ఒకానొక దశలో అట్టి అభివృద్ధి పెట్టుబడిదారీ దోపిడీపై ఆధారపడి యుండవచ్చు. అయినప్పటికీ అలాంటి పరిస్థితుల్లో కూడా పారిశ్రామికాభివృద్ధి దేశాన్ని ముందుకు తీసుకుపోవడానికి ఉపయోగపడు సూచనతో కార్మికవర్గ ప్రయోజనాలను కాపాడుతుంది. వలసవిధానానికి వ్యతిరేకంగా పోరాటంకూడా దాని ఆశయం. ఈ వైరుధ్యాన్ని చక్కగా అర్థం చేసుకొని సమన్వయంగా పరిమ్మరించినప్పుడే వలస విముక్తి పోరాటం పురోగమిస్తుంది. కార్మికవర్గం బలపడుతుంది. పెట్టుబడిదారీ వర్గం ఊగిసలాడుతూ సామ్రాజ్యవాదులతో రాజీలు పడుతూంటే జాతీయ ప్రయోజనాల రక్షణకు కార్మికవర్గం ఇంకా దృఢంగా పోరాడవలసి ఉంటుంది. ఈ అవసరాన్ని వైఖరిని మార్చకోకపోతే పట్టు చేజారుతుంది. సామ్రాజ్య వ్యతిరేక సామాన్యాన్ని, ఐక్యసంఘటన బలపడేటట్టు చేయవలసిన కర్తవ్యం కార్మికవర్గమే నిర్వహించవలసి ఉంటుంది.

కార్మికవర్గ ప్రయోజనాలను కాపాడవలసిన కర్తవ్యాలను గురించి కూడా నివేదిక కొన్ని చెప్పింది. "కార్మికుల ప్రయోజనాలను కాపాడనిదే సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలోను, దేశాన్ని అభివృద్ధి చేసేందుకు జరిగే కృషిలోను కార్మికులను పూర్తిగా భాగస్వాములను చేయలేము" అని స్పష్టం చేయబడింది.

భారతకార్మికవర్గం, కార్మికవర్గ శ్రేయోభిలాషులు ఈ నివేదికలోని ప్రధాన సూత్రీకరణను జాగ్రత్తగా అధ్యయనం చేయవలసిన అవసరం ఉంది. 1956 జూలైలో కలకత్తాలో జరిగిన అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ జనరల్ కౌన్సిల్ సమావేశానికి శ్రీ డాంగే ఒక ఉత్తరం వ్రాస్తూ "కార్మికవర్గం నేడు అధికారంలో లేదు. అందులో భాగస్వామ్యంలేదు అలాంటప్పటికీ ప్రణాళికను విజయవంతం చేయడానికి, అదే సమయంలో వృద్ధిపొందుతున్న దేశీయ సంపద అందరికీ సమంగా చెందడానికి పోరాడాలి ... ప్రణాళికకు సంబంధించినంతవరకు ట్రేడ్ యూనియన్లు కర్తవ్యం ఈ రెండువాలుస్థాళాలపైనా ఆధారపడి ఉంటాయి. ఇందులో ఏ ఒక్క కర్తవ్యాన్ని మర్చిపోయినా కార్మికవర్గమేకాదు, యావత్తు దేశమూ అధోగతిపాలవుతుంది" అని వివరించారు.

కార్మికవర్గ ప్రయోజనాలను, జాతీయ ప్రయోజనాలను జోడించాలనీ, కార్మికవర్గం-ప్రణాళిక విజయాన్ని తన జాతీయ కర్తవ్యంగా స్వీకరించాలనీ చేసిన ఈ సూత్రీకరణ సోవియట్, పైగా తదితర 82 దేశాల కార్మికవర్గ ప్రతినిధులు పాల్గొన్న లీప్జిగ్ మహాసభకూడా సరియైనదిగా గుర్తించి ఆమోదించింది. ఇటీవల ఎర్నాకుళంలో జరిగిన అఖిలభారత ట్రేడ్ యూనియన్ మహాసభకూడా ఈ సూత్రీకరణను ఏకగ్రీవంగా ఆమోదించింది.

"ట్రేడ్ యూనియన్లు వలసవిధాన అంత్యదశ" అన్న ఈ నివేదిక, వలసవిధాన అవశేషాలను నిర్మూలించవలసిన అన్నిదేశాల కార్మికవర్గాలతో బాటు భారత కార్మికవర్గానికి, కార్మిక శ్రేయోభిలాషులకు ఒక కొత్త పాఠమును ప్రసాదించిందనీ, ఈ పాఠంలో తమ కర్తవ్యాలను వారు అనుసరించగలరని నిస్సందేహంగా భావించవచ్చు.

ఈ నివేదికను శ్రీ కంఠంపాటి సత్యనారాయణగారు అనువదించారు. పేజీలు: 0.62; ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ

— పరశాల పట్టాభిరామారావు

స్వీకారం

ఆహ్వానము

(ఖండకావ్య సంపుటి)

రచయిత: శ్రీ వానమామలై వరదాచార్యులు

పేజీలు: 1-8-0

కోదండరామ గ్రంథమాల

2344 - ఇరుంబాబినీధి, నరసింహాబాద్

రాగమయి (నవల)

రచయిత:

శ్రీ కాటేపల్లి రామారావు

పేజీలు: 0.62; ప్రచురణ: విశాలాంధ్ర ప్రచురణాలయం, విజయవాడ

— పరశాల పట్టాభిరామారావు

లోకం - పిచ్చిది

(4 వ పేజీ తరువాయి)

ఒప్పించి లేదా తగవులాడైనా కొంత మొత్తాన్ని తీసుకరావాలని, రెండు నాళ్ళలో తిరిగి వస్తానని యింటికి బయలుదేరి వచ్చాను. కాని యిక్కడ యింటిలోని పరిస్థితి ఘోరంగా వుంది. ఒక్కొక్కరొక్క కొడుకైన నామిత్రుడ్రేయితో మాత్రిని ముందు పెట్టింది. నన్ను చూస్తూనే పులిలాంటి మాతండ్రి ఈడచిన్న పిల్లాడిలా భావుకమవుతాడు. ఆమె అంత్యదశలలో వుంది. మాతృమూర్తి మరణానికి కారణభూతుడయినందుకే బాధ నన్ను దహించివేసింది. పదిరోజులపాటు రాత్రి బసళ్ళు ఆమె మంచంపక్కనే కడిపాను. కడసారితల్లితో నోటారా మాట్లాడి క్షమించమని కోరాలని, ఆమె అనుమతి తీసుకోవాలని అనుకున్నాను. కాని సూరదృష్టవంతుణ్ణి. ఆమె నన్ను గుర్తుపట్టకుండానే కాళ్ళతంగా నన్ను చూసింది

మాతృమూర్తిని హత్యచేసినవేళ పశ్చాత్తాపదుఃఖాలతో మునిగిన నేను సుకుణ విషయాన్ని మరచిపోయాను అతడ్ని క్షమించమని వేడికొనేశారం! తిరిగి పదిహేను రోజులకు, అంటే సుకుణను వదలిపెట్టిన పెలరోజులకు గాని నేను మద్రాసుకు బోతేశ పోయాను. నా జబ్బుపడం గమనించి — సుకుణ యెక్కడుంది? అనడిగితే పదిహేను రోజుల క్రిందటే యెవరో అడ్డెకువచ్చి వేరాను. ఏమైందో! ఎలాపడగలి? పిచ్చిపట్టిన వాడిలా నగరమంతా గాలించాను. పుట్టింటికి కూడా పోలేదని తెలిసింది. అవును! నాకు తెలుసు సుకుణేగదు — ఏ భారతస్త్రీ అయినా ఆ పరిస్థితుల్లో తన కన్నవారింటి ఛాయలుకూడ పోదు. అథవా పోయినా ఆమెకు స్వాతంత్ర్యాదు నిష్ఠురోక్తులు, గెంటివేతలు మాత్రమే లభించేవి!

"యుక్తాయుక్త విచక్షణజ్ఞానంలేని నా అవివేకం ఆమెని బలిచేసేందేమో; సముద్రానికి ఆహుతైపోయిందేమో; సుకుణలేకుండా నేనుమాత్రం బ్రతికి సాధించేదేముంది? ఆత్మహత్య చేసుకుమరణిస్తే, యెన్నోసార్లు ఆలోచించాను. కాని అందుకుకూడ నేనసమర్థుణ్ణి! ఆ ధైర్యంకూడా నాలోలేదు. ఆయుష్యాసాలపాటు బిచారిగా, దాదాపు మతిభ్రష్టుడినై సంచరించి తిరిగి యిల్లు చేరుకున్నాను..." రమణరావు కొద్దిసేపాగి "తిరిగి గాడిలోపడ్డ గానుగెద్దులా అన్ని బాధలు మరచి మామూలు మనిషినయ్యాను. కాని సుకుణకు నేను చేసిన ద్రోహం నన్ను జీవితంలో విడిచిపెట్టదు" గట్టిగా నట్టూర్పు విడిచాడతను.

రమణరావు సుకుణనుగురించి మరచిపుత్రుల్తిద్దర్నీ యెంతో ఆత్రుతతో అడిగాడు. రమణరావు వివాహమాడి భార్యతో సుఖిస్తున్నాడు పరిస్థితుల్లో తలపట్టుపట్టి సూరంగా ఒడిపోయినా మనిషతను. శోకతనిమీద దుందుకొడ్డిగా కోపంవచ్చినా జాలిపడాడా కన్నీరు. సుకుణను త్వరలోకోచూడాలనిపించింది. భరవాసాయిచ్చి పుత్రుడిద్దరూ కలవు పుచ్చుకున్నారు.

5

మద్రాస్ రాజధానిలో డాక్టరు జగదీశ్ గది లో కూనుభవాన్ని తూలించేకినుబొమ్మలు - ముగ్గుబుట్టలావున్న గ్రాపు, ఓళ్ళకు మాయ కేళలా వున్నాడు డాక్టర్. రియ్యాకొనవ్వు చిందిస్తూ పుత్రుల్ని పరామర్శించాడు డాక్టర్. తర్వాత ఆయన సుకుణను గురించి తనకు తెలిసిన విషయాల్ని వివరించేందుకు ప్రారంభించాడు.

"నలభై యేళ్ళ ప్రాక్టీస్ కాది. ఎందరో రోగుల్ని, యెన్నో వింత రోగాల్ని చూచాను. కాని ఆపోటోలోని అమ్మాయి నా స్మృతిపథంలో మరువరాని మద్రసేంది. ఆమెను నేనెప్పుడూ మరువలేను. అందుకే పత్రికలో ప్రకటన చూచిన వెంటనే మీ పత్రం వ్రాసింది" అన్నాడు డాక్టర్.

"పాపం! అభాగ్యురాలు. పరిగ్గా రెండు సంవత్సరాలైంది దనుకుంటాను. ఇద్దరు వైద్యశాస్త్రు మధ్యాహ్నం పన్రెండుదుఘంటల ప్రాంతాన ఆమెను తీసుకరచ్చారు. సముద్రంలో మునిగిపోతోంటే తిరిగిక్షణంలో వారు కనుగొని ఆమెని రక్షించి నా హాస్పిటల్‌కి తెచ్చారు. మూలాల్లుపుంది. బ్రతుకుతేమోనని భయపడ్డాను. ప్రశాంతమైన ఆ ముఖం, ఇంకా జీవిత మధ్యాహ్నాన్నిదాటక మునిపించని ఆ వయసు నాకెంతో జాలి పుట్టింపచేశాయి. ఎంతో శ్రద్ధతో ఆమెకి స్మారకం వచ్చేలా చేశాను. ఆమె కాలుగైదు ఘంటులతర్వాతగాని కళ్ళు తెరవలేకపోయింది. ఎంతో దీనంగా చూస్తూ "నన్నెందుకు బ్రతికించారు డాక్టర్!" అంది. నేనామెను గురించి విచారించాను. తన కెవరూ లేరంది. ఆమె పెనుదుఃఖ నన్ను కరిగింపజేసింది. ఆమె కెంతో ధైర్యం చెప్పాను. జీవితమే ఒక సంఘర్షణ యని, భయపడిపారిపోవాలనుకోవటం పిరికితనమని బోధించాను. జీవితాన్ని ప్రేమించాలని నచ్చచెప్పాను. ఆమెకు పర్వ సౌఖ్యాలు ఎదురుకావాలని, కష్టాలన్నీ మంచుముబ్బుల్లా విడిపోతాయని భవిష్యత్తుమీద నమ్మకాన్ని పెంచాను. ఆమెను తిరిగి మనిషిగా చేయగలిగాను. హాస్పిటల్లోనే జాయినుచేసి ఆమెకెంతగా శ్రద్ధగా చూచేవాణ్ణి. రెండు మాసాలతర్వాత ఆమె ప్రసవించింది. పండంటి పిల్లాడ్నికంది. నిరాశాంధకారంలో వున్న ఆమె జీవితానికో కాంతిరేఖ ఆశిశువు! అంతవరకు యెంతో నిర్లిప్తంగావుంటున్న సుకుణలోపూర్తిగా మార్పు వచ్చింది. తన విశ్వాసిశిశువును చూచుకుంటూ యే కేవో వూహాస్వప్నాలు కంటూండేది. అన్నిరోజులూ నా బోధనలకంటే శిశుదంతలేని ఆ అబ్బాయి ఆమెలో తెచ్చిన పరివర్తన నన్ను విభ్రాంతుణ్ణి చేసింది. నేను కూడ ఆమెకు సహాయపడాలని నా హాస్పిటల్లోనే శిక్షణయిచ్చి ఆమెను నర్సుగాచేసి ఒకవుద్యోగ కల్పించాలని నిశ్చయించుకున్నాను.

కాని కొన్ని హటాత్ సంఘటనలు మానవజీవితాలనే తారుమారుచేస్తాయి. నిరాశానిస్పృహల నుంచి, దుఃఖభారం నుంచి అప్పుడప్పుడే కోలుకుంటున్న సుకుణకు మళ్ళీ పెట్టులాంటిదా సంఘటన. ఆమె జీవితానికేకాక ఆదర్శం, జ్యోతిర్మయమైన ఆ శిశువుకు హటాత్తుగా కన్నుమూశాడు. వైద్యశాస్త్రంలో పండిన నా అనుభవమంతా ఆ శిశువును రక్షించలేక పోయింది. చిన్న మరణిస్తూనే సుకుణ అర్థమంటనే పాలాగే నిశ్చాంతపోయి చూస్తూ కూచుంది. అ